




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 11 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 52 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సీజ్ ఫైర్ ఉల్లంఘనను తీవ్రంగా పరిగణిస్తున్నాం..



# ఉగ్రదాడుల్ని ఇక యుద్ధంగానే పరిగణిస్తాం

## పాకిస్థాన్‌కు భారత్ స్పష్టమైన హెచ్చరిక



న్యూఢిల్లీ, మే 10: ఉగ్రవాదం పట్ల భారతదేశం తన వైఖరిని మరింత కఠినతరం చేసింది. భవిష్యత్తులో తమ భూభాగంపై ఎటువంటి ఉగ్రదాడి జరిగినా తమపై యుద్ధం ప్రకటించినట్టుగానే భావిస్తామని పాకిస్థాన్‌కు స్పష్టం చేసింది. తమ ప్రతిస్పందన కూడా అంతే తీవ్రంగా ఉంటుందని తేల్చిచెప్పింది. ఈ మేరకు శనివారం స్పష్టమైన హెచ్చరిక చేసినట్టు ఉన్నతస్థాయి అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా రెడ్‌లైన్ గీయాలని, పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులు మరోమారు భారత్‌ను లక్ష్యంగా చేసుకొంటే పహల్గాం ఘటన తర్వాత స్పందించిన విధంగానే స్పందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. 'భవిష్యత్తులో భారతదేశంలో జరిగే ఏదేని ఉగ్రవాద ఘటనను దేశంపై యుద్ధంగానే భావిస్తాం. ప్రతిస్పందన కూడా ఆ మేరకు ఉంటుంది' అని ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరుదేశాల మధ్య శత్రుత్వం చెలరేగినప్పటి నుంచి భద్రతాపరంగా అనేక ఉన్నతస్థాయి సమావేశాలను మోదీ నిర్వహించారు. విస్తృతస్థాయి చర్చల ఫలితమే తాజా నిర్ణయం. చాలాకాలంగా తన భూభాగంపై సైనికులను, పౌరులను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న ఉగ్రదాడులకు పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థలే కారణమని భారత్ స్పష్టం చేస్తోంది.

# కాల్పుల విరమణకు భారత్, పాక్ ఓకే..

-ఒప్పందం కుదిరిన గంటల్లోనే పాక్ ఉల్లంఘన
-రాత్రంతా జరిపిన చర్చలు ఫలించాయి: ట్రంప్
-వెంటనే, పాక్ విదేశాంగ మంత్రి దార్ సమర్థన
-విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని పోస్టు
-పాక్ దిగి వచ్చింది.. ఆ దేశ డీజీఎంవో ఫోన్ చేశారు
-మన డీజీఎంవో అంగీకారం.. మళ్లీ రేపు
-ఇరు దేశాల డీజీఎంవోల భేటీ: విక్రమ్ మిస్రీ
-సింధు నిలిపివేత, వీసా ఆంక్షలు కొనసాగుతాయి
-భారత్‌పై ఉగ్ర దాడులను యుద్ధంగా పరిగణిస్తాం
-మన షరతుల ప్రకారమే విరమణ ఉండాలన్న మోదీ
-ఆ తర్వాత 4 గంటలకే పాక్ సైన్యం ఉల్లంఘన
-డ్రోన్లతో దాడి.. బీఎస్‌ఎఫ్ ఎస్సై వీర మరణం
-పేలుళ్లు జరుగుతున్నాయి.. ఒప్పందం ఎక్కడ?: ఒమర్
-కశ్మీరు నుంచి గుజరాత్ వరకూ మళ్లీ చిమ్మ చీకట్లు
-పాక్ మళ్లీ కాల్పులు జరుపుతోంది.. ఖండిస్తున్నాం
-సీరియస్‌గా తీసుకుంటాం.. ప్రతిచర్య తప్పదు: మిస్రీ



## యుద్ధప్రాతిపదికన 'సీతారామ'

# పూర్తి చేస్తాం

### ఖమ్మం జిల్లాలో 7.8 లక్షల ఎకరాలకు నీరు: ఉత్తమ్

### భట్టి, తుమ్మల, పొంగులేటితో కలిసి ప్రాజెక్టుపై సమీక్ష



హైదరాబాద్, మే 10 :
సీతారామ ఎత్తిపోతల పథకంతో పాటు సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నిర్ణయించినట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7.8లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నామని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకా 67టీఎంసీలు కేటాయించుకుని, కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఆమోదం పొందామని తెలిపారు. శనివారం జలసౌధలో ప్రాజెక్టు పనుల పురోగతిపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలసి ఉత్తమ్ సమీక్ష చేశారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య హాజరయ్యారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ) కేసులతో సీతమ్మసాగర్ బ్యారేజీ నిర్మాణం ఆగిందని,



# "అందమైన భామలు.. లేత మెరుపు తీగలు"

## అట్టహాసంగా ప్రారంభమైన అందాల పోటీలు

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ వేడుకతో ప్రారంభమయ్యాయి. ప్రపంచం నలుమూలల నుంచి ఈ 72వ మిస్ వరల్డ్ పోటీలలో 109 మంది పోటీదారులు పాల్గొంటున్నారు. "బ్యూటీ విత్ ఎ పర్పస్" అనే థీమ్ తో సామాజిక కారణాలను హైలైట్ చేస్తూ ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా, గచ్చిబౌలిలో ప్రారంభమైన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయ హే తెలంగాణ"తో ప్రారంభమైంది. ఆ తరువాత అద్భుతమైన పెరిని నృత్య ప్రదర్శన జరిగింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. పరిచయ కార్యక్రమంలో భాగంగా



## ఓఆర్ఆర్‌పై ఘోర

# ప్రమాదం

ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టిన కారు
మంటలు చెలరేగి కారులో ఇద్దరు వ్యక్తుల సజీవదహనం
ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరి మృతి
పెద్ద అంబర్‌పేట్ ఔటర్ జంక్షన్ సమీపంలో ఘటన



# ముగిసిన యుద్ధం

### అధికారికంగా ప్రకటించిన భారత్ ..



# కాల్పుల విరమణకు భారత్, పాక్ ఓకే..

సాయంత్రం దాదాపు ఐదు గంటలు! భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణపై తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన! ఆ తర్వాత పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఈషాక్ దార్ సమర్థన! సాయంత్రం ఆరు గంటలకు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి నిర్ధారణ! సాయంత్రం ఐదు గంటల నుంచే ఇరు దేశాల మధ్య పూర్తిస్థాయి కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిందని ప్రకటన! యుద్ధం నిలిచినందుకు ఇరు దేశాల ప్రజల్లోనూ ఓ ఊరట! ఇప్పటికైనా ప్రశాంతత నెలకొంటుందనే ఓ ఆశాభావం!

రాత్రి 9 గంటలు! మోసమే జీవన వేదంగా భావించే పాకిస్థాన్ తన వక్ర బుద్ధిని మరోసారి ప్రదర్శించింది! ఒప్పందం కుదిరి నాలుగు గంటలు కూడా కాకుండానే కాల్పుల విరమణను యథేచ్ఛగా ఉల్లంఘించింది! భారత్, పాక్ సరిహద్దు వెంబడి పెద్దసంఖ్యలో డ్రోన్లను ప్రయోగించింది! మన సైనిక పోస్టులపై పెద్దఎత్తున కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో ఆర్ఎస్ పురలో బీఎసఎఫ్ ఎస్సై ఒకరు వీర మరణం కూడా పొందారు!

మరి.. ఇప్పుడు కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నట్లా? లేనట్లా? పాక్ దిగొచ్చిందా!? పాకిస్థాన్ నమ్మక ద్రోహంపై భారత్ ఏం చేయనుంది!? భారతీయులందరిలోనూ ఇదిప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న!!

%న్యూఢిల్లీ, మే 10: కొన్ని గంటల్లోనే.. పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. శ్రీనగర్‌లో భారీ పేలుళ్లు వినిపిస్తున్నాయి. ఉధంపూర్, బారాముల్లా, ఆర్ఎస్ పుర తదితర సెక్టార్లలోని భారత సైనిక పోస్టులపై పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది! శ్రీనగర్, పఠాన్‌కోట్, జైసల్మేర్, ఉధంపూర్, బార్మర్ తదితర ప్రాంతాల్లో యథావిధిగా చిమ్మ చీకట్లు నెలకొన్నాయి! పంజాబ్ గురుద్వారా సమీపంలో పేలుళ్లు! ఆర్ఎస్ పురలో పాక్ కాల్పులకు బీఎసఎఫ్ ఎస్సై ఇంతియాజ్ వీర మరణం పొందారు. పాక్ నిరంతరాయంగా ప్రయోగిస్తున్న డ్రోన్లను భారత్ అడ్డుకుని పేల్చేస్తుండడంతో ఇరు దేశాల సరిహద్దుల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ పేలుళ్లు సంభవిస్తున్నాయి. అక్కడి ప్రజల సంతోషం కొన్ని గంటలపాటు కూడా నిలవలేదు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందన్న ఊరట వారికి దక్కలేదు. నిజానికి, మూడు రోజులపాటు భారత్, పాకిస్థాన్ మధ్య కొనసాగిన ఉద్రిక్తతలకు శనివారం సాయంత్రం తాత్కాలికంగా తెరపడింది. రాత్రంతా చర్చలు జరిపామని, ఇరు దేశాలూ తక్షణ, పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్టు పెట్టారు. ఆ తర్వాత కొద్ది సేపటికే పాకిస్థాన్ విదేశాంగ మంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈషాక్ దార్ స్పందించారు. తక్షణమే కాల్పుల విరమణకు భారత్, పాకిస్థాన్ అంగీకరించాయని ప్రకటించారు. తన సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా ఈ ప్రాంతంలో శాంతి, భద్రతలు కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తుందని కూడా తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టుకున్నారు. ఆ తర్వాత కొద్ది సేపటికే అంటే శనివారం సాయంత్రం ఆరు గంటలకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఎప్పట్లాగే విలేకరుల ముందుకు వచ్చారు. “పాకిస్థాన్ దిగి వచ్చింది. ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) మధ్యాహ్నం 3.30 గంటలకు భారత డీజీఎంవోతో చర్చలు జరిపారు. పూర్తిస్థాయిలో కాల్పులతోపాటు భూమ్మీద, ఆకాశంలోనూ, సముద్రంలోనూ సైనిక చర్యలను సాయంత్రం ఐదు గంటల నుంచి నిలిపివేయాలని ఇద్దరూ నిర్ణయించారు” అని ప్రకటించారు.

ఈ ఒప్పందం అమలుకు చర్యలు తీసుకోవాలని ఇరు వర్గాలకూ సూచించామని, డీజీఎంవోలు ఇద్దరి మధ్య ఈనెల 12వ తేదీన మళ్లీ చర్చలు జరుగుతాయని తెలిపారు. తొలుత, పాకిస్థాన్ డీజీఎంవో చొరవ చూపారని, మధ్యాహ్నం 3.35 గంటలకు ఆయనే ఫోన్ చేశారని, ఆ తర్వాత చర్చలు జరిగి ఒప్పందం కుదిరిందని వివరించారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ కూడా ప్రకటించారు. “కాల్పులు, సైనిక చర్య నిలిపివేతకు భారత్, పాకిస్థాన్ ఓ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాని నిర్మూలనకు భారత్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది” అని ప్రకటించారు. అయితే, కాల్పుల నిలిపివేతకు భారత్, పాక్ నేరుగానే కసరత్తు చేశాయని, అమెరికా మధ్యవర్తిత్వం తర్వాతే ప్రకటన వచ్చిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ స్వాగతించారు. అన్ని రకాల రవాణాకు తమ గగనతలాన్ని తెరుస్తున్నట్లు ఆ తర్వాత పాకిస్థాన్ కూడా ప్రకటించింది. అన్ని విమానాశ్రయాల్లోనూ సాధారణ కార్యకలాపాలు అందుబాటులోకి వచ్చాయని పాకిస్థాన్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ ప్రకటించింది.

యథావిధిగానే సింధు జలాల నిలిపివేత

కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ సింధు జలాల నిలిపివేత నిర్ణయం యథావిధిగానే కొనసాగుతుందని భారత విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. వీసా ఆంక్షలను కూడా ఉపసంహరించేది లేదని తేల్చి చెప్పాయి. ఎటువంటి షరతులూ లేకుండానే కాల్పుల విరమణకు అంగీకరించామని చెబుతూనే.. సరిహద్దు ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ అంతం చేసే వరకూ సింధు జల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని వివరించాయి. దీనికితోడు, భారతదేశంలో ఎక్కడైనా ఉగ్రవాద ఘటన జరిగితే.. దానిని తమ దేశంపై యుద్ధ చర్యగానే భావిస్తామని చెబుతూ కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించినట్లు ఆ వర్గాలు వివరించాయి. అంతేనా.. మనం విధించే షరతుల ఆధారంగానే కాల్పుల విరమణ ఒప్పందం ఉండాలని ఎన్ఎసఏ అజిత్ డోభాల్, విదేశాంగ మంత్రి జైశంకర్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

4 గంటల్లోనే..

ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగి నాలుగు గంటలు కూడా కాకుండానే పాకిస్థాన్ సైన్యం దానిని ఉల్లంఘించింది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి కాల్పులు జరిపింది. ఆర్ఎస్ పుర సెక్టార్లో జరిపిన కాల్పుల్లో బీఎసఎఫ్ ఎస్సై మహ్మద్ ఇంతియాజ్ వీర మరణం పొందారు. సరిహద్దు అవతలి నుంచి వచ్చిన గుళ్ల వర్షానికి మరో ఏడుగురు గాయపడ్డారని బీఎసఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. జమ్ము కశ్మీర్, శ్రీనగర్ తదితర ప్రాంతాల్లో భారీగా పేలుళ్లు వినిపించాయి. సైరన్లు వినిపించాయి. చిమ్మ చీకట్లు అలముకున్నాయి. ప్రజల్లో ఎప్పట్లాగే భయాందోళనలు నెలకొన్నాయి. బారాముల్లా, బందిపొరా తదితర జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. “ఎక్కడా కాల్పుల విరమణ అమలు జరగడం లేదు. శ్రీనగర్ మధ్యలో ఎయిర్ డిఫెన్స్ యూనిట్లు ఇప్పుడే తెరుచుకున్నాయి. ఇంకెక్కడి కాల్పుల ఉల్లంఘన!? శ్రీనగర్ అంతటా భారీ పేలుళ్లు వినిస్తుంటే!?” అని ఎక్స్‌లో జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పోస్టు చేశారు. ఇక, జమ్ము కశ్మీరు వ్యాప్తంగా పెద్దఎత్తున డ్రోన్లు కూడా ఎగిరాయి. భారత బలగాలు వాటిని అడ్డుకుని కూల్చేశాయి. ఇక, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్, జైసల్మేర్ తదితర ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యగా లైట్లు ఆర్పేయాలని ప్రజలకు సూచించారు. అలాగే, ఉధంపూర్, బార్మర్, పఠాన్‌కోట్, జైసల్మేర్ తదితర ప్రాంతాల్లోనూ పేలుళ్లు వినిపించాయి. అక్కడ కూడా లైట్లు నిలిపివేయడంతో చిమ్మ చీకట్లు నెలకొన్నాయి. అమృత్‌సర్‌లోని ఖాతా కంటోన్మెంట్ పరిధిలో దూసుకొచ్చిన డ్రోన్లను భారత సైన్యం కూల్చేసిందని, పాకిస్థాన్ యధేచ్ఛగా ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఇండియన్ ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపింది. ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘించి పాకిస్థాన్ కాల్పులు జరుపుతోందని ప్రభుత్వ వర్గాలు ఆరోపించాయి.

ఉల్లంఘిస్తే.. ప్రతి చర్య తప్పదు: మిస్రీ

కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే గట్టి ప్రతి చర్య తప్పదని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి పాకిస్థాన్‌ను హెచ్చరించారు. ఒప్పందం కుదిరిన తర్వాత కూడా కాల్పులు జరపడం, డ్రోన్లతో దాడి చేయడాన్ని ఖండించారు. ఈ అంశాన్ని ‘చాలా చాలా సీరియ్‌స’గా తీసుకుంటామని స్పష్టం చేశారు. కాల్పుల విరమణ.. ఆ తర్వాత ఉల్లంఘనలపై తీవ్రస్థాయిలో ఆందోళనల తర్వాత శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఆయన మరోసారి విలేకరుల ముందుకు వచ్చారు. “ కొన్ని గంటలుగా కాల్పుల విరమణ ఉల్లంఘనలు మళ్లీ మళ్లీ జరిగాయి. ఇటువంటి ఉల్లంఘనలకు తగిన, సరైన రీతిలో స్పందించే అధికారాలను భద్రతా బలగాలకు ఇచ్చాం. వీటిని చాలా సీరియ్‌సగా తీసుకుంటాం. తగిన చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్‌ను కోరాం” అని మిస్రి తెలిపారు.

# సీజ్ ఫైర్ ఉల్లంఘనను తీవ్రంగా పరిగణిస్తున్నాం..

%భారత్ %-% పాక్ మధ్య కుదిరిన సీజ్ ఫైర్ ఒప్పందాన్ని పాకిస్తాన్ ఉల్లంఘించింది. కాల్పుల విరమణ అమ్మల్లోకి వచ్చిన గంటల వ్యవధిలోనే పాక్ తన వక్ర బుద్ది ప్రదర్శించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాక్.. అంతర్జాతీయ సరిహద్దుతోపాటు నియంత్రణ రేఖ వెంబడి పలు ప్రాంతాల్లో దాడులకు దిగింది.

దీనికి సంబంధించి శ్రీనగర్‌లో భారీ శబ్దాలు వినిపిస్తున్నాయని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వీడియో పోస్ట్ చేశారు.

దీనిపై స్పందించిన విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ. పాకిస్తాన్ కాల్పుల విరమణ ఉల్లంఘనను భారత్ తీవ్రంగా పరిగణిస్తోందని అన్నారు. పాకిస్థాన్ డ్రోన్లతో సరిహద్దు పొడువున కాల్పులకు పాల్పడిందని ఆయన పేర్కొన్నారు. పాక్ కాల్పులను భరాత సైన్యం సవర్ధవంతంగా తిప్పికొడుతుందిన మిస్రీ వెల్లడించారు.

డీజీఎంఓ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ఉల్లంఘనను భారత్ ఖండిస్తుందని చెప్పిన విక్రమ్ మిస్రీ.. కాల్పుల విరమణ ఉల్లంఘనకు పూర్తిగా పాకిస్తాన్ దే బాధ్యత అని అన్నారు. కాల్పుల విరమణ ఉల్లంఘనపై వెంటనే చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్‌ను హెచ్చరించినట్లు చెప్పారు.

పాక్ దాడులపై భద్రతా దళాలు వెంటనే స్పందించాయని మిస్రి అన్నారు. ప్రస్తుత పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని ఆయన అన్నారు.

# ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం

అబ్దుల్లాపూర్‌మెట్, మే 10
: పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగురోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు కారులో సజీవదహనమయ్యారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందాడు. శుక్రవారం అర్ధరాత్రి పెద్ద అంబర్‌పేట్ ఔటర్ జంక్షన్ గండిచెరువు రోడ్డు బ్రిడ్జి సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తాడ్‌బన్ బహదూర్‌పుర హెచ్‌బీ కాలనీకి చెందిన వ్యాపారి రితేశ్‌కుమార్ అగర్వాల్ కుమారుడు దీపేశ్‌కుమార్ (23) శుక్రవారం రాత్రి 11 గంటలకు స్నేహితులను కలిసి వస్తానని ఇంట్లో చెప్పి టాటా కార్వ్ కారు తీసుకుని బయటకు వెళ్లాడు. వీటీసీ విజయనగర్ కాలనీకి చెందిన సంచయ్(22), మూసాపేట్‌కు చెందిన ప్రియాన్షు మిట్టల్(23)తో కలిసి కారులో బయలుదేరారు. వీరు ఓఆర్ఆర్ మీదుగా శంషాబాద్ నుంచి ఘట్‌కేసర్ వైపునకు వస్తూ.. అర్ధరాత్రి 2 గంటలకు పెద్ద అంబర్‌పేట్ ఔటర్ జంక్షన్ సమీపంలోని గండిచెరువు రోడ్డు బ్రిడ్జి వరకు చేరుకున్నారు.ఆ సమయంలో ఓ బొలెరో వాహనం ఓఆర్ఆర్‌పై రోడ్డు పక్కన ఆగి ఉంది. దీపేశ్ దీనిని గమనించకపోవడంతో అతడు నడుపుతున్న కారు.. బొలెరో వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో బొలెరో 100 మీటర్ల దూరం వరకు ముందుకు దూసుకెళ్లింది. ఆ వెంటనే కారులో నుంచి మంటలు చెలరేగి రెండు వాహనాలకు అంటుకున్నాయి. కారు ముందు సీట్లో కూర్చున్న దీపేశ్, సంచయ్ అందులో ఇరుక్కుపోవడంతో మంటల్లో సజీవదహనమయ్యారు. మంటల్లో కారు తగులబడుతుండడాన్ని గమనించిన వాహనదారులు కారు వెనుక సీట్లో ఉన్న ప్రియాన్షును బయటకు లాగి.. ఎల్‌బీనగర్‌లోని కామినేని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతడు మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. కాగా, మంటల్లో రెండు వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. అయితే ఈ ప్రమాద ఘటనకు ముందు అక్కడ ఓ పండ్ల వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టినట్లు, దీంతో ఆ వాహనదారుకు సహాయం చేసేందుకు బొలెరో డ్రైవర్ వాహనాన్ని పక్కన ఆపి వెళ్లినట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ”అందమైన భామలు.. లేత మెరుపు తీగలు”

పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.
భారతదేశం ఈ ప్రసిద్ధ అందాల పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. 71వ మిస్ వరల్డ్ ఎడిషన్ గత సంవత్సరం 2024 ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ పోటీ భారత్ లో తొలిసారిగా 28 సంవత్సరాల క్రితం 1996లో బెంగళూరులో జరిగింది.
భారీ బందోబస్తు !
మిస్ వరల్డ్ అందాల పోటీలకు భారీ పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. భారత్ %-% పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తెలంగాణ పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. దాదాపు 5 వేల మంది పోలీసులతో భద్రతను కట్టుదిట్టం చేశారు.
గచ్చిబౌలి స్టేడియంలో సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. మల్టీ-ఏజెన్సీ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రతను సమీక్షిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో పోలీసు షార్ప్ షూటర్లు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి.

సీఎం రేవంత్ రెడ్డి దూరం ఉన్నారు. ఆయన ఈ రోజు మిస్ వరల్డ్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరుకావల్సి ఉండగా చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక మిస్ వరల్డ్ పోటీలు మే 10 నుంచి మే 31 వరకు దాదాపు 22 రోజుల పాటు జరగనున్నాయి. హైదరాబాద్ మహానగరం తొలిసారి మిస్ వరల్డ్ పోటీలకు అతిథ్యమిస్తోంది. దాదాపు 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొనవల్సి ఉండగా.. ఇప్పటి వరకు 111 మంది అందగత్తెలు మాత్రమే మహా నగరానికి చేరుకున్నారు. కాగా వరుసగా రెండోసారి ఈ పోటీలు భారత్‌లోనే జరుగుతుండటం విశేషం. గతేడాది మిస్ వరల్డ్ 71వ ఎడిషన్ పోటీలు ముంబైలో జరిగాయి.
నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 110 కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు..భారత్ తరపున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో ‘జయజయహే తెలంగాణ’ రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి.250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.ప్రతిష్టాత్మకమైన 72వ మిస్ వరల్డ్ పోటీలు భాగ్య నగరంలో శనివారం (మే 10) సాయంత్రం 6 గంటలకు ప్రారంభంకానున్నాయి. ఈ సందర్భంగా వేడుక షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ మిస్ వరల్డ్ పోటీలు వాయిదా పడతాయని సర్వత్రా భావించారు. అయితే ఈ పుకారులను కొట్టివేస్తూ షెడ్యూల్ ప్రకారంగానే శనివారం సాయంత్రం నుంచి మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభంకానున్నాయి. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య హైదరాబాద్‌లో ఈ రోజు సాయంత్రం 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవం రంగం సిద్ధం చేసింది. తాజాగా విడుదలైన షెడ్యూల్ మేరకు ఈ రోజు నుంచి మే 31 వరకు దాదాపు 22 రోజుల పాటు అందాల పోటీలు జరగనున్నాయి.

ప్రారంభ వేడుకను గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే మిస్ వరల్డ్ పోటీల ప్రారంభ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి దూరంకానున్నారు. భారత సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరపున మిస్ వరల్డ్ సుందరీమనులకు చౌమహల్ల ప్యాలెస్ లో ఇవ్వాలనుకున్న డిన్నర్ సైతం క్యాన్సిల్ చేసినట్లు రాష్ట్ర సెక్రటేరియట్ నుంచి ప్రకటన విడుదలైంది.

కాగా హైదరాబాద్ మహానగరం తొలిసారి మిస్ వరల్డ్ పోటీలకు అతిథ్యమిస్తోంది. అందాల పోటీల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు తొలుత ప్రకటన వెలువడినప్పటికీ పాక్-భారత్ ఉద్రిక్తతల నడుమ సీఎం రేవంత్ ఈ పోటీలకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు. దాదాపు 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఇప్పటివరకు 111 మంది మన నగరానికి చేరుకోగా.. వారికి తెలంగాణ సంప్రదాయలతో ఎయిర్‌పోర్టులో ఘనంగా స్వాగతం పలికారు. జూన్ 1వ తేదీన హైటెక్స్‌లో గ్రాండ్ ఫినాలే జరగనుంది. మొదటి 3, 4 స్థానాల్లో నిలిచిన సుందరీమణులు జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల్లో పాల్గొంటారు. కాగా మిస్ వరల్డ్ 71వ ఎడిషన్ (2024) ఫైనల్ పోటీలు ముంబైలో జరిగాయి. వరుసగా రెండోసారి పోటీలు ఇండియాలోనే జరుగుతుండటం విశేషం.తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ వేడుకతో ప్రారంభమయ్యాయి. ప్రపంచం నలుమూలల నుంచి ఈ 72వ మిస్ వరల్డ్ పోటీలలో 109 మంది పోటీదారులు పాల్గొంటున్నారు. “బ్యూటీ విత్ ఎ పర్పస్” అనే థీమ్ తో సామాజిక కారణాలను హైలైట్ చేస్తూ ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు.భారత్ తరపున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా, గచ్చిబౌలిలో ప్రారంభమైన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర గీతం “జయ జయ హే తెలంగాణ”తో ప్రారంభమైంది. ఆ తరువాత అద్భుతమైన పెరిని నృత్య ప్రదర్శన జరిగింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

భారతదేశం ఈ ప్రసిద్ధ అందాల పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. 71వ మిస్ వరల్డ్ ఎడిషన్ గత సంవత్సరం 2024 ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ పోటీ భారత్ లో తొలిసారిగా 28 సంవత్సరాల క్రితం 1996లో బెంగళూరులో జరిగింది.

భారీ బందోబస్తు !
మిస్ వరల్డ్ అందాల పోటీలకు భారీ పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. భారత్ %-% పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తెలంగాణ పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. దాదాపు 5 వేల మంది పోలీసులతో భద్రతను కట్టుదిట్టం చేశారు.గచ్చిబౌలి స్టేడియంలో సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. మల్టీ-ఏజెన్సీ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రతను సమీక్షిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో పోలీసు షార్ప్ షూటర్లు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి.

# యుద్ధప్రాతిపదికన ‘సీతారామ’ పూర్తి చేస్తాం

త్వరలోనే పనులు చేపడతామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే ఈ ప్రాజెక్టుకు సాంకేతిక అనుమతులు సాధించామన్నారు. పనుల పురోగతిపై అధికారులను ఆరా తీశారు.సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ పనులు 97 శాతం మేర పూర్తయ్యాయని, మూడు పంప్‌హౌసల ట్రయల్ రన్ కూడా పూర్తయిందని వారు తెలిపారు. నాలుగో పంప్‌హౌస్ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. పాలేరు లింక్ కెనాల్, సత్తుపల్లి ట్రంక్ కెనాల్, ఎన్కూర్ లింక్ కెనాల్ పనులు వివిధ దశల్లో ఉన్నాయని, భూసేకరణ, అటవీ అనుమతులు, టన్నెల్ పనుల వద్ద ఇబ్బందులు ఉన్నాయన్నారు. సత్వరమే ప్రతిబంధకాలను తొలగించి, పనులు చేపట్టాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. భూసేకరణకు వెంటనే నిధులు విడుదల చేస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతి కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలని నీటిపారుదల శాఖ సలహాదారుడు ఆదిత్యనాథ్ దాస్‌ను మంత్రి ఆదేశించారు. సీతమ్మసాగర్ బ్యారేజీలో భాగంగా 282.8 మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రం నిర్మాణం చేపట్టనున్నామని, దీనికి సంబం?ధించిన డిజైన్లు/డ్రాయింగ్‌లు అందించాలని తెలంగాణ జెన్‌కోను కోరామని, ఒక కన్సల్టెంట్ నియామకం జరగాల్సి ఉందని అధికారులు మంత్రికి వివరించారు.మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ పనులు జరుగుతున్నాయని అధికారులు వివరించారు. బ్యారేజీ నిర్మాణం పూర్తికాకున్నా దుమ్ముగూడెం ఆనికట్ ద్వారా నీటిని పంపింగ్ చేసి, కొత్తగా ఓటీలు కట్టుకొని చెరువులు నింపడానికి అవకాశం ఉందని అధికారులు తెలపగా... సత్వరం పనులు చేపట్టాలని మంత్రులు ఆదేశించారు. సత్తుపల్లి ట్రంక్ కెనాల్ పనుల్లో వేగం పెంచాలని మంత్రి తుమ్మల కోరగా మున్నేరు-పాలేరు లింక్ పనులు చేపట్టాలని మంత్రి పొంగులేటి అధికారులను కోరారు. మారిన ప్రాజెక్టు అలైన్‌మెంట్‌తో ఇల్లెందు నియోజకవర్గానికి నీరు అందే అవకాశాలు లేకుండా పోయాయని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆందోళన వ్యక్తం చేశారు. నర్సయ్య అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. కాగా, రాష్ట్రాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలు ఏలుతున్నారని మంత్రి ఉత్తమ్ సరాదాగా వ్యాఖ్యానించారు. సమీక్ష అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన సరాదాగా పై వ్యాఖ్యలు చేశారు.

# మసీదులను టార్గెట్ చేసినట్లు భారత్‌పై.. పాక్ తప్పుడు ప్రచారం

ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది పౌరులు మరణించినప్పటి నుంచి పొరుగు దేశాలైన భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా బుధవారం భారత్ ‘ఆపరేషన్ సిందూర్’ అనే కోడ్‌నేమ్‌తో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (%ూశీఖ%)లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై 25 నిమిషాల్లో 24 క్షిపణులను ప్రయోగించింది. బుధవారం, గురువారం మధ్య రాత్రి, డ్రోన్లు, క్షిపణులను ఉపయోగించి ఉత్తర, పశ్చిమ భారత్‌లోని 15 నగరాల్లోని అనేక సైనిక లక్ష్యాలను లక్ష్యంగా చేసుకోవడానికి పాకిస్తాన్ చేసిన ప్రయత్నాన్ని భారత్ ఆర్మీ భగ్నం చేసింది.
ఉత్తరాన లెహ్ నుంచి దక్షిణాన సర్ క్రీక్ వరకు 26 ప్రదేశాలలో సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్ డ్రోన్ దాడులను ప్రారంభించిన తర్వాత, నిన్న రాత్రి భారత్ ఉత్తర, పశ్చిమ సరిహద్దులలో తీవ్రమైన డ్రోన్ కార్యకలాపాలు జరిగాయి. పాక్ చేసే ప్రతి దాడిని భారత్ విజయవంతంగా తిప్పికొట్టింది. ఈరోజు ఉదయం 6 గంటల ప్రాంతంలో కూడా శ్రీనగర్‌లో బహుళ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. అదే సమయంలో మూడు పాకిస్తాన్ వైమానిక స్థావరాలలో కనీసం మూడు పేలుళ్లు సంభవించాయి. అయితే ఈ రెండు దేశాలు నేటి సాయంత్రం 5 గంటల నుంచి భూ, సముద్ర, వాయు మార్గాలలో కాల్పుల విరమణకు అంగీకరించినట్లు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీతోపాటు పాక్ విదేశాంగ శాఖ కూడా అధికారికంగా ప్రకటించారు.

# ముగిసిన యుద్ధం

భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరిందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.. ఈ కాల్పులు విరమణ ఒప్పందం నేటి సాయంత్రం అయిదు గంటల నుంచి అమలులోకి వచ్చిందని తెలిపారు.. నేటి మధ్యాహ్నం 3.35 కి పాకిస్థాన్ మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్ మన మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ కు ఫోన్ చేసి కాల్పుల విరమణ ప్రతిపాదన చేశారని తెలిపారు.. దీనిపై ఉన్నతస్థాయి అధికార యంత్రాంగంతో చర్చలు జరిపిన అనంతరం విరమణకు భారత్ కూడా అంగీకరించిందన్నారు.. అంతే కాకుండా భారత్, పాక్ కు చెందిన మిలటరీ జనరల్స్ మధ్య ఈ నెల 12 వ తేదిన చర్చలు జరగనున్నాయని కూడా మిస్రీ ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో చెప్పారు.. . ఈ సాయంత్రం నుంచి భూ, గగన, సముద్ర తలాల నుంచి ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని తెలిపారు.

దృఢంగా ఉన్న భారత్

కాల్పుల విరమణను ధృవీకరిస్తూ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సైతం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశం, పాకిస్తాన్ ఈరోజు కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేయడానికి అంగీకరించాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం నిరంతరం దృఢమైన, అచంచలమైన వైఖరిని ఇలాగే కొనసాగిస్తుందని స్పష్టం చేశారు
ధైర్యమైన నిర్ణయంపాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారత్, తన శక్తిని మౌనంగా చూపించకుండా, స్పష్టంగా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ దురుద్దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ప్రతిస్పందనతో పాక్ చివరికి వెనక్కి తగ్గింది. అమెరికా మధ్యవర్తిత్వంతో, కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించింది.చివరకు శాంతికే..ఈ నేపథ్యంలో శనివారం (మే 10న) సాయంత్రం ఈ పరిస్థితులకు ముగింపు లభించింది. అయితే శాంతి అంటే బలహీనత మాత్రమే కాదు. అది సమర్థత, స్థిరత్వం, దేశ ప్రజల పట్ల నిబద్ధత గురించి ఆలోచించి తీసుకున్న నిర్ణయమని చెప్పవచ్చు. ఈ పరిణామం శాంతిని నిలుపుకోవడంతోపాటు సైనిక శక్తి ఎలా ఉపయోగిస్తుందో భారత్ మరోసారి పాకిస్తాన్ సహా అనేక దేశాలకు చూపించింది. ఈ క్రమంలో ఇరు దేశాల ప్రజల ప్రాణాల గురించి ఆలోచించిన భారత్ చివరకు శాంతి విధానానికి సమ్మతించింది.

# అశ్వారావుపేట నియోజకవర్గం కొన్ని దశాబ్దాల కాలంగా వెనుకబడి ఉంది...

**అలాంటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ధ్యేయం...**
**ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నాం..**
**వైఎస్సార్ హయాంలో ప్రతీ తండాకు, ప్రతీ గ్రామానికి నాణ్యమైన కరెంట్ తో పాటు ఉచితంగా కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే ..**
**హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాం...**
**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**








ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 10 (అక్షరంన్యూస్)

అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం పరకాల గండిలో రూ. 2.24 కోట్లతో అశ్వారావుపేట మండలం అచ్యుతాపురంలో రూ. 3.10కోట్లతో, తిరుమలకుంటలో రూ. 3.15కోట్లతో, కావడిగుండ్లలో రూ. 2.24కోట్లతో, అశ్వారావుపేట పట్టణంలో రూ. 2.53కోట్లతో నూతనంగా చేపట్టబోయే 33/11 కెవి సబ్ స్టేషన్ ల శంకుస్థాపనకు, అదేవిధంగా రూ. 24.46కోట్ల అంచనా వ్యయంతో 33కెవి ఫీచర్ల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టే కార్యక్రమం అశ్వారావుపేట నియోజకవర్గంలోని పామ్
ఆయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ....



– అశ్వారావుపేట నియోజకవర్గం కొన్ని దశాబ్దాల కాలంగా వెనుకబడి ఉంది...అలాంటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ధ్యేయం... అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు ఈ రోజు విద్యుత్ సబ్ స్టేషన్ ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నాం

– వైఎస్సార్ హయాంలో ప్రతీ తండాకు, ప్రతీ గ్రామానికి నాణ్యమైన కరెంట్ తో పాటు ఉచితంగా కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే

– గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నాణ్యమైన కరెంట్ ఇచ్చేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటుంది.

– ఎనిమిదో అద్భుతం కాళేశ్వరం కడుతున్నాం అని చెప్పి రాష్ట్రాన్ని దోచుకున్న ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది.

– గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది.

– ఐనప్పటికీ వాటన్నిటిని తట్టుకుని వారు చేసిన తప్పిదాలను సరిచేస్తూ ఎన్నికల్లో ఇచిన ప్రతీ హామీని నెరవేరుస్తూ వస్తున్నాం

– ఎవరికీ ఉపయోగపడని ధరణినీ పక్కన పెట్టి ప్రతీ ఒక్కరికీ ఉపయోగ పడేలా భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తీసుకువచ్చాం

– విద్యా, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తున్నాం నిరుద్యోగ యువతకు ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 50వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చాం. రాజీవ్ యువ వికాస్ పేరుతో త్వరలోనే ప్రతీ నిరుద్యోగికి ఉపాధి కల్పించేందుకు లోన్లు ఇవ్వడం జరుగుతుంది.

– గత ప్రభుత్వంలో కోళ్ల ఫారాల్లో, పాడుబడిన రైస్ మిల్లుల్లో ఉన్న గురుకులను పక్కన పెట్టీ ఇంటిగ్రేటెడ్ గురుకులాల పేరుతో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో వేల కోట్ల రూపాయలతో గురుకులాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది.

– హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాం

– మనసుంటే మార్గం ఉంటుంది... పేదవాడి కళ్లలో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురు అయినా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే ప్రయత్నం చేస్తున్నాం

– కచ్చితంగా ఇచ్చిన మాట ప్రకారం రైతుని రాజును చేశాం... రుణమాఫీని సక్రమంగా అమలు చేశాం, రైతు బంధు ఇచ్చాం. వర్షాకాలంలో సన్నాలకి బోనస్ ఇచ్చాం... యాసంగిలో కూడా ఇస్తాం

– గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 8లక్షల 19వేల కోట్ల రూపాయలకు మన ప్రభుత్వం ప్రతీ నెల రూ. 6500 కోట్లు అస్సలు, మిత్తి కడుతూ వస్తున్నాం...

– పేదవాడికి ఏది ముందు అవసరమో అది ఇస్తున్నాం

– మొదటి విడతలో ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 4.50లక్షల ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది. ఐటిడిఎ పరిధిలో ఉన్న నియోజకవర్గాల్లో కోటా కంటే ఎక్కువ ఇళ్లు కూడా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం
– గత ప్రభుత్వం చేసింది గోరంత చెప్పుకున్నది కొండంత... మనం కొండంత చేసి గోరంత చెప్పుకుంటున్నాం

– ఐ అండ్ పీఆర్ ద్వారా రూ. 1052కోట్ల రూపాయలను అసత్యపు ప్రచారానికి గత బీఆర్ఎస్ పాలకులు అక్రమంగా వినియోగించుకున్నారు.

– పదిహేను, పదహారు నెలల నుంచి ఏ విధమైన పాలనను మన ప్రభుత్వం అందిస్తుందో రాబోయే మూడున్నర సంవత్సరాల్లో కూడా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి నేతృత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు అదే విధమైన మంచి సుపరిపాలన అందిస్తారని మనవి చేస్తున్నామన్నారు.



## పార్టీ సంస్థగత నిర్మాణానికి పాటుపడదాం..

**బీజేపీ జిల్లా సంఘటన-సంరచన ప్రభారీ పాపారావు పిలుపు..**
**జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావుతో కలిసి సమావేశం ..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 10 (అక్షరంన్యూస్)

భారతీయ జనత పార్టీ సంస్థగత నిర్మాణానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేద్దామని ఆ పార్టీ జిల్లా సంఘటన సంరచన ప్రభారీ పొనుగోడు పాపారావు పిలుపునిచ్చారు. బీజేపీ సంఘటన-సంరచన కార్యక్రమం పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాపారావు ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసారు. దేశంలో బీజేపీ నేతృత్వంలో ఇప్పటికే చారిత్రాత్మక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఆపరేషన్ సిందూర్ అందుకు నిదర్శనం అన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ సంరచన నిర్వహిస్తున్నారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పని చేసి నియోజకవర్గ, మండల కమిటీలతో పాటు బూతు లెవల్ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని, తద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ. రమేష్, సన్నే ఉదయ్ ప్రతాప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లోని అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించాలి



**సిపిఐ మండల కార్యదర్శి యాదగిరి**

జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) మే 10: అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో సిపిఐ గ్రామ పార్టీ అధ్యక్షుడు నాలుకపల్లి దావీదు అధ్యక్షతన సిపిఐ పార్టీ మహాసభ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మండల కార్యదర్శి కమిటీ యాదగిరి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులైన ఎస్సీ ఎస్టీ బీసీ పేదలకు అన్యాయం జరగకుండా చూడాల ని అధికారులను అయన కోరారు. రైతులు ఐకెపి సెంటర్లలో పోసిన వరి ధాన్యం అకాల వర్షం కారణంగా తడిచి నీళ్లలో కొట్టుకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయి లబోదిబో అంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ప్రభుత్వం కానీ, అధికారులు కానీ రైతులకు ఐకెపి సెంటర్లలో టార్పాలిన్ కవర్లు ఏర్పాటు చేయకపోవడం పట్ల ఆయన మండిపడ్డారు. వెంటనే ఐకెపి సెంటర్లలో నష్టపోయిన రైతులను గుర్తించి వారికి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మరోవైపు అకాల వర్షాలతో పొగాకు రైతులు సైతం తీవ్రంగా నష్టపోయారని వారిని సైతం ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆయన కోరారు. అనంతరం కంచనపల్లి సిపిఐ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోగా సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శిగా పసుల దానియేల్,సహాయ కార్యదర్శిగా కందుకూరి మల్లేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు దైద దానియేలు, వెంకటయ్య,విజయ్,గొంగళ్ళ సంజీవ,గొంగళ్ళ వెంకటయ్య, రత్న మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## వైరా నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రామారావు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 10 /వైరా (అక్షరంన్యూస్)



నూతన సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) గా పుష్పాల రామారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు.
ఇప్పటివరకు ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎస్సై గా విధులు నిర్వహించిన బదిలీపై వైరా పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రామారావు మాట్లాడుతూ...మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసు సిబ్బందికి సహకరించాలని అన్నారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్నమాజీ ఎమ్మెల్యే కందాల.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 10 (అక్షరంన్యూస్)

పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల
ఉపేందర్ రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో జరిగిన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. గతంలో కాకరవాయి గ్రామంలో నిర్మిస్తున్న కాటమయ్య గుడి నిర్మాణానికి, ఆయన ఐదు లక్షలు విరాళాలు అందజేయగా, ఇటీవల కాలంలో గుడి నిర్మాణం పూర్తి కావడంతో,గుడి ప్రారంభానికి గౌడ కులస్తులు ఉపేందర్ రెడ్డి ని ఆహ్వానించరు. సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి, గుడిని ప్రారంభించి పూజలో పాల్గొన్నారు. గ్రామంలో కాటమయ్య గుడి ప్రారంభం కావడంతో గౌడ కులస్తులు పండుగను వైభవంగా జరుపుకుంటున్నారు. అనంతరం ఇటీవల కాలంలో రఘునాధపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గౌని మల్లయ్య మాతృమూర్తి పరమపదించగా, వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చివరగా ఇటీవల వరంగల్ ఎల్కుతుర్తి లో జరిగిన రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో జనాలను తరలించారని కక్షతో తాళ్ళచెరువు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కుమార్ పై కొందరు కాంగ్రెస్ గుండాలు దాడి చేయడంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, ఉపాధ్యక్షుడు బానోత్ రవి (ఆర్మీ రవి), మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంచ నాయక్, మాజీ సర్పంచ్ లు, లంజపల్లి వెంకన్న, వీరబోయిన శ్రీను, సంకీర్తన రెడ్డి, షేక్ చందు, నరేందర్ రెడ్డి,మాడుకొండ రాజా, మాజీ ఎంపీటీసీ వాలురి ప్రసాద్ రావు, మాజీ సర్పంచ్ జోగుపర్తి వెంకటేశ్వర్లు, బొల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అమల్లోకి సిటీ పోలీస్ యాక్ట్.. వాటికి నో ఎంట్రీ



**హైదరాబాద్, మే 10:**

భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో దేశంలోని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది కేంద్ర హోంశాఖ. దీంతో వెంటనే అలర్ట్ అయిన తెలంగాణ ప్రభుత్వం, పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. హైదరాబాద్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. తాజాగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ అమలులోకి వచ్చినట్లు సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. సెక్షన్ 67 (సి) కింద తన అధికారాలను ఉపయోగించారు సీపీ. ప్రజల భద్రత కోసం మిలటరీ కంటోన్మెంట్ ప్రాంతాలలో, చుట్టుపక్కల ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాల్లో టపాసులు లేదా బాణసంచా పేల్చడం నిషేధం విధించారు.

ప్రస్తుత భద్రతా వాతావరణం దృష్ట్యా, పటాకులు కాల్చిన పేలుడు లేదా తీవ్రవాద సంబంధిత కార్యకలాపాలని తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని.. భద్రతా దళాలపై అనవసరమైన ఒత్తిడిని కలిగే అవకాశం ఉండడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. బహిరంగ ప్రదేశాలు, సమావేశాలు, కార్యక్రమాలలో పటాకులు పేల్చడం నిషేధమన్నారు. సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం ఆంక్షలు తక్షణం అమలులోకి వస్తాయని తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆంక్షలు కొనసాగుతాయని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.

మరోవైపు నగర వ్యాప్తంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. సీపీ సీవీ ఆనంద్ ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తున్నారు. బందోబస్తుపై పోలీసులకు సూచనలు ఇస్తున్నారు. ఎలాంటి ఆందోళన వద్దని.. భయాభ్రాంతులకు గురికావద్దని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. అలాగే నగరంలో అనుమానాస్పద వ్యక్తులపై కూడా పోలీసులు ఫోకస్ పెట్టారు.

# భారత భూమి కోసం ప్రాణాలు అర్పిస్తాం.. పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు: అసదుద్దీన్



భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు ఇస్లాం పేరుతో పాకిస్తాన్ (%ఖుఎఅర్ఖుఅ%) మారణహోమం సృష్టిస్తోందని, పహల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. అమాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలేదని, ఇస్లాం పేరుతో పాక్ అసత్య ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. పాక్ దాడులపై భారత్ వెనక్కి తగ్గేది లేదని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తారని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ మనదేశంలోని సామాన్యులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుందని ఒవైసీ అన్నారు.

# రోడ్డుప్రమాదం.. ఇద్దరు యువకులు మృతి





డోర్నకల్(మరిపెడ): మితిమీరిన వేగంతో బైకు వెనుక నుంచి మరో బైకును ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జాతీయ రహదారి 365 పై జరిగింది. ఎస్ఐలు బి.అంజయ్య,బి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలంలోని బాబోజిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని భోజ్యా తండాకు చెందిన గుగులోతు కార్తీక్(22), వెంకురాం తండాకు చెందిన భూక్య సంతోష్(19) ఇద్దరు మిత్రులు. వీరితో పాటుగా అదే జీపీలోని వాగు ఒడ్డు తండాకు చెందిన అజ్మీర సుధీర్ మరిపెడ మండల కేంద్రానికి వారి వారి బైకులపై వస్తున్నారు.

కార్తీక్, సంతోష్ ఒకే బైకుపై ఉండగా సుధీర్ వెనుక మరో బైకుపై వస్తున్నాడు. ఈ క్రమంలో మరిపెడ మండల కేంద్రంలోని బంగ్లా మరిపెడ క్రాస్ రోడ్ వద్ద సుధీర్ బైకు వెనుక నుంచి కార్తీక్ బైకును వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కార్తీక్, సంతోష్ లకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందగా, సుధీర్ తలకు బలమైన గాయాలవడంతో తొలుత మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజమ్మ, సతీష్ తెలిపారు. ఇద్దరు యువకుల మృతితో ఆయా తండాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మావోల వేటకు విరామం.. బార్డర్‌కు బలగాలు




వరంగల్, మే 10: మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు తాత్కాలిక బ్రేక్ పడింది. ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. భారత్ - పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి.

ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు రేపు (ఆదివారం) ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి.

అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.

## విద్యుత్ షాక్ తో తల్లికుమార్తె దుర్మరణం







కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని గుల్లతాండలో విషాదం నెలకొంది. శనివారం తెల్లవారుజామున విద్యుత్ షాక్ తో తల్లికూతురు మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం గుల్లతాండకు చెందిన చవాన్ శంకబాయి(36) కూతురు చవాన్ శివాణి ఇంట్లో నిద్రపోతున్న క్రమంలో ఎండ వేడిమి నివారణ కోసం కూలర్ పెట్టుకోగా ప్రమాదవశాత్తు చవాన్ శివాణి ఎడమ కాలు కూలర్ కోసం ఏర్పాటుచేసిన నీటిలో పడగా ప్రమాదవశాత్తు ఆ నీటిలో విద్యుత్ ప్రవహించి కాలు పాక్షికంగా కాలిపోవటమే కాకుండా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.

కూతురు పక్క నిద్రపోతున్న తల్లి కి కూడా కూతురు ద్వారా విద్యుత్ ప్రవహించి ఆమె కూడా మృతి చెందింది. కొడుకు ప్రతీక్ బయట పండుకోవడంతో తెల్లవారుజామున ఇంట్లోకి వెళ్లి చూడగా తల్లి చెల్లెలు మృత్యువాత పడటంతో ఇట్టి విషయాన్ని తాండవాసులకు తెలపడంతో వారు విద్యుత్తును నిలుపుదల చేయించారు. కుటుంబ యజమాని అయిన ప్రహ్లాద్ చవాన్ డ్రైవర్ గా ఉండటంతో ఆయన ఇతర ప్రాంతాలకి వెళ్లినట్టు వారు తెలిపారు.

ప్రహ్లాద్ చవాన్ కు భార్య ఇద్దరు కూతురు,ఒక కొడుకు ఉండగా భార్య చిన్న కూతురు మృత్యువాత పడటం మరో కూతురు బంధువుల వద్దకు పోవడంతో ప్రాణం దక్కిందని,తాండవాసులు తెలిపారు. పోలీసులకు సమాచారం అందించడంతో జుక్కల్ పోలీసులతోపాటు బిచ్కుంద సీఐ నరేష్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు

## ఈనెల 11న తెలంగాణ ఎప్ సెట్ ఫలితాలు



హైదరాబాద్: తెలంగాణ ఎప్ సెట్ (ఈఏపీ సెట్) ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈనెల 11వ తేదీన ఉదయం 11 గంటలకు %+ జూ్రాజజు% ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. అదే రోజు ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను వెబ్ సైట్ లో అందుబాటులోకి రానున్నాయని అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్ సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్- ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన విషయం తెలిసిందే. మొత్తంగా దాదాపు 3లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో డ్రోన్లపై నిషేధం

భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల వేళ హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం ( పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు శంషాబాద్ విమానాశ్రయానికి పది కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లను ఉపయోగించడంపై నిషేధం విధించినట్టు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. జూన్ 9 వరకు ఈ నిషేధం విధించినట్టు సీపీ వెల్లడించారు డ్రోన్ల వినియోగంతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై కూడా నిషేధం విధించినట్టు హైదరాబాద్ సీపీ మహంతి తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించారు. ఆకస్మిక శబ్దాలు, భారీ ధ్వనులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని సూచించారు. ఈ నిబంధనలను ప్రజలందరూ అర్థం చేసుకుని పాటించాలని, ఒకవేళ ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.




# త్వరలో రణరంగంలో సైనిక రోబో రూపకల్పనలో డిఆర్డీవో



బెంగళూరు %-% భారత రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) సరికొత్త ఆవిష్కరణ దిశగా కీలక అడుగులు వేస్తోంది. సరిహద్దుల్లోని క్లిష్టమైన సైనిక కార్యకలాపాల్లో భద్రతా దళాలకు అండగా నిలిచేందుకు, మానవ ప్రమేయాన్ని తగ్గించి ప్రాణనష్టాన్ని నివారించే లక్ష్యంతో ఒక 'హ్యూమనాయిడ్ రోబో'ను అభివృద్ధి చేస్తున్నట్లు డీఆర్‌డీఓ ఈరోజు వెల్లడించింది. ఈ రోబో సైనికుల మాదిరి నడుస్తూ, మానవ ఆదేశాలను స్వీకరించి, నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయగలదు.

దేశ రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసే క్రమంలో డీఆర్‌డీఓ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టింది. ప్రమాదకరమైన వాతావరణంలో, ముఖ్యంగా ఫ్రంట్‌లైన్ మిషన్లలో సైనికులు ప్రత్యక్షంగా పాల్గొనాల్సిన అవసరాన్ని తగ్గించడమే ఈ రోబో రూపకల్పన వెనుక ప్రధాన ఉద్దేశమని డీఆర్‌డీఓకు చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు. మానవ సైనికులకు బదులుగా ఈ రోబోలు శత్రువుల కాల్పులను ఎదుర్కోవడం, నిఘా కార్యకలాపాలు చేపట్టడం వంటివి చేయగలవని ఆయన వివరించారు.

ఈ ప్రాజెక్టులో పాలుపంచుకుంటున్న ఒక కీలక ఇంజనీర్ మాట్లాడుతూ, "ఈ హ్యూమనాయిడ్ రోబోను, ఆపరేటర్ ఇచ్చే ఆదేశాలను అర్థం చేసుకుని, వాటిని కచ్చితత్వంతో అమలు చేసేలా తీర్చిదిద్దుతున్నాం. ముఖ్యంగా అటవీ ప్రాంతాలు, కొండచరియలు వంటి కఠినమైన భూభాగాలపై కూడా సమర్థవంతంగా నడిచేలా దీని కాళ్లను రూపొందిస్తున్నాం" అని తెలిపారు. అంతర్గతంగా నిర్వహించిన కొన్ని కీలక పరీక్షల్లో ఈ రోబో ఇప్పటికే విజయవంతంగా తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని అధికారులు పేర్కొన్నారు.

ప్రస్తుతం ఈ రోబో ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని, ఆపరేటర్ల నుంచి అందే ఆదేశాలను మరింత మెరుగ్గా అర్థం చేసుకుని, సంక్లిష్టమైన పనులను కూడా పూర్తిచేయగల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు శాస్త్రవేత్తల బృందం నిరంతరం కృషి చేస్తోంది. 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి, భారత సైన్యానికి ఈ అధునాతన రోబోలను అందించాలనే లక్ష్యంతో పరిశోధకులు ముందుకు సాగుతున్నట్లు డీఆర్‌డీఓ వర్గాలు వెల్లడించాయి. ఈ హ్యూమనాయిడ్ రోబోలు అందుబాటులోకి వస్తే, భారత సైనిక సామర్థ్యం మరింత ఇనుమడిస్తుందని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# భూ నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలి

## ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూనిర్వాసితుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, మే -10 అక్షరం న్యూస్**

జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు అర్హతల ఆధారంగా సరైన పరిహారం అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శనివారం మంథని మండలంలో పుట్టపాక గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సరైన పరిహారం అర్హతల ఆధారంగా అందాలని అన్నారు. రైతులు అందించిన భూములలో ఉన్న బావులు, మోటార్, పైప్ లైన్, పండ్ల , అటవీ చెట్లు మొదలగు నిర్మాణాలకు పరిహారం సరిగ్గా అందలేదని నిర్వాసితులు దరఖాస్తులు అందించారని కలెక్టర్ తెలిపారు.నిర్వాసితులు అందించిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హతల ఆధారంగా భూ సేకరణ జరిగే భూములలో ఉన్న నిర్మాణాలకు సరైన విలువ చూపిస్తూ ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు భూమిలో ఉన్న ప్రతి నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందజేసేలా చర్యలు తీసుకుంటామని, అధికారులు అందించే నివేదిక ప్రకారం జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపి నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో సురేష్ , జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య, ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, తహ సిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# రోడ్లమీద ప్రమాదాలు జరిగితే దాన్యం పోసిన వారిని చర్యలు ఎస్ఐ. దికొండ రమేష్

**ఒదెల/ పెద్దపల్లి మే 10 (అక్షరం న్యూస్)**



ఒదెల మండల. లోని పలు గ్రామాల రైతులు.ప్రధాన రోడ్లమీద ధాన్యం కుక్కలు కోస్తా ఉన్నారు దీని కారణంగా వాహనాలు దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాహనదారులకు ఏదైనా ప్రమాదాలు జరిగితే దాన్ని పోసిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందనిహెచ్చరించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు అనేక గ్రామాలలో ప్రధాన రోడ్లపై పోస్తున్నారని దీనివల్ల రోడ్డు మీద పోయే వాహనదారులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని ఈ క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రోడ్డు మీద దాన్యం పోయావద్దని ఒకవేళ పోసినట్టు అయితే ఎక్కడన్నా ప్రమాదం జరిగితే ఆ రైతులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులు ఇది గమనించి ప్రభుత్వం సూచించిన కొనుగో కేంద్రాలలో మాత్రమే ధాన్యం పోయాలని తెలిపారు

# ఐఎన్టియుసి జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశం



**పెద్దపల్లి టౌన్ మే 10 అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు భూముల చందర్ గారి సమక్షంలో ఐఎన్టీయూసీ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగినది .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జననేత టిపిసిసి నాయకులు పెర్క శ్యామ్ గారు హాజరై మాట్లాడుతూ ఐఎన్టియుసి జిల్లా లెవల్లో బలోపేతానికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు . జిల్లాలో వివిధ సంస్థలో పని చేస్తున్నటువంటి కార్మికుల వద్దకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవాలని తెలిపారు.సంబధిత అధికారుల దృష్టికి కార్మికుల సమస్యలు తీసుకెళ్లికార్మికుల హక్కుల కోసం పాటుపడాలని నాయకులను కోరారు. అలాగే ఐఎన్టియుసి ని మరింత బలోపేతానికి కార్యాచరణ రూపొందించాలని కోరారు.అలాగే ఈ సమావేశానికి అధ్యక్షతగా మేకల సతీష్ గారు వాయించారు మే 20 తారీకున దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సంఘటిత అసంఘటిత కార్మికులంతా ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్. మేకల సతీష్.కార్యదర్శులు మరియు జిల్లా కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగినది ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జొన్నతుల సమ్మిరెడ్డి ఎండి జమీల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కార్యదర్శి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగల విజయ మోహన్ పాల్గొనడం జరిగినది ఈ సమావేశానికి అధ్యక్షతగా జిల్లా ఉపాధ్యక్షులు మేకల సతీష్ సమక్షంలో పాల్గొనడంపాల్గొనడం జరిగింది.

# భరోసా ఆధ్వర్యంలో గొడుగు అందజేత



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రోడ్డు మీద ఎండలో పండ్లు అమ్ముకుంటున్న నిరుపేద గృహినికి భరోసా ఆధ్వర్యంలో శనివారం గొడుగును అందజేశారు. గోదావరిఖని 5 ఇంక్లైన్ ఏరియాలో ఎలాంటి నీడలేకుండా చాలా రోజుల నుండి ఎండలో పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వసంత అనే మహిళ తీవ్ర ఇబ్బందికి లోనవుతుందని గ్రహించి భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమా గొడుగును అందించారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షుడు కుంటసదీరహీం, ప్రజా సేవకులు బొల్లం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీ.1 ఏరియాలో ఈనెల 18 న" మెగా జాబ్ మేళా"

## - ఆర్జీ. 1 జిఎం డి. లలిత్ కుమార్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని, పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు తెలంగాణా రాష్ట్ర డిప్యూటి సిఎం గౌ. మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం - సింగరేణి సి%ఎ%ఏం.డి ఎన్. బలరాం సూచనల మేరకు రామగుండం ఏరియా1లో తేది.18.05.2025, ఆదివారం రోజున "మెగా జాబ్ మేళా" కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు శనివారం ఆర్జీ. 1 జిఎం డి. లలిత్ కుమార్ అధ్యక్షతన సమావేశ హాలు నందు ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం తర్వాత నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా తలపెట్టిన "మెగా జాబ్ మేళా" కార్యక్రమానికి తేది.18.05.2025, ఆదివారం రోజున నిర్వహించుటకు సంబందించిన పనుల గురించి, చేపట్టవలసిన ప్రణాళికల గురించి అధికారులతో సమీక్షా నిర్వహిచడం జరిగింది. ఇఈ "జాబ్ మేళా" కు సంబందించి హైదరాబాదుకు చెందిన 80 నుండి 100 ప్రైవేటు కంపెనీలు పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఈ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగ అవకాశాలకు సంబందించి కంపెనీల యొక్క ప్రతినిధులు పాల్గొనటం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కంపెనీలలో పని చేయుటకు ఆసక్తి అర్హత కలిగిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసి వారికి ఉద్యోగ



అవకాశాలు కల్పించుటకు త్వరలో ఇంటర్వ్యు ఆధారంగా ఎంపిక చేసి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతందని తెలిపారు. ఇట్టి "మెగా జాబ్ మేళా" నిర్వహణకు సంబందించిన అన్ని రకాల వసతులు, ఏర్పాట్లను పకడ్బందింగా నిర్వహిం చాలని ఎక్కడ కూడా ఇబ్బందు లు కలుగకుండా సజావుగా జరుగు విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జియం లలిత్ కుమార్ గారు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేసారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతి యువకులు పదవ తరగతి లోపు లేదా పదవ తరగతి నుండి పిజి, సాంకేతిక విద్య మరియు ఇతర పై చదువులు చదివిన వారు 2 పాస్ పోర్ట్ సైజ్ పొటోలు, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాఫీలతో ఆర్జీ .1 జివిటిసి నందు తేది.16.05.2025 లోపు ధరఖాస్తులను స్వయంగా అందజేయగలరని జియం గారు తెలియజేసారు. ఇతర వివరాలకు సెల్ నెం. 9491144252 నెంబరుకు సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులుు ఆంజనేయులు, శివ నారాయణ, కర్ణ, వర ప్రసాద్, డాక్టర్ అంబిక, రవీందర్ రెడ్డి, లక్ష్మి రాజం, ధనలక్ష్మి బాయి, శ్రావణ్ కుమార్, అశోక్ రావు, రాజేశ్వర్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.




# ఘనంగా మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు జయంతి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ అక్షరం**

మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి రావు 73వ జయంతి సందర్భంగా ఎం డి హెచ్ డబ్ల్యు ఎస్ గాంధీ నగర్ ఆశ్రమంలోని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్ తినిపించి ఆయన జ్ఞాపకాలనుగుర్తు చేసుకున్నారు. మాల మహానాడు ఆఫ్ ఇండియా విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బైరిమల దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య... తెలంగాణ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గంట బబిత.. జాతీయ ఉపాధ్యక్షురాలు ఆరే దేవకరుణ... భీమవరపు కోటేశ్వరరావు రాష్ట్ర నాయకులు... ఆశ్రమ నిర్వాహకులు పోచంపల్లి రాజన్న. విద్యార్థులు పాల్గొన్నారు..

# రద్దీ గల ముఖ్యమైన ప్రదేశాలలో బాంబు స్క్వాడ్ బృందాల తనిఖీలు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత సరిహద్దు లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపెల్లి డిసిపి కరుణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పరిధిలో గల గోదావరిఖని బస్టాండ్ , మెడికల్ కళాశాల, హాస్పిటల్, సింగరేణి ఏరియా హాస్పిటల్, జిఎం ఆఫీస్, గౌరవ కోర్ట్ పరిసరాలు మరియు ముఖ్యగా ఎక్కువ జన సంచారం తో రద్దీగా ఉండే ప్రాంతాలలో బాంబు డిస్పోజల్ టీమ్ మరియు డాగ్స్ స్క్వాడ్ బృందాలతో లగేజ్ మరియు పార్సిల్ లను, బ్యాగ్ లను తనిఖీలు చేశారు. తనిఖీలలో గోదావరిఖని ఏసిపి మరియు ఇన్స్పెక్టర్ స్వయంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపి రమేష్ మాట్లాడుతూ... ప్రజల రక్షణ, భద్రత చర్యలలో భాగంగా డాగ్ మరియు బాంబు స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమ త్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే, వస్తువులు కనిపిస్తే,సందేహాస్పదంగా ఉన్న వాహనాల సమాచారాన్ని పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా





ఉన్నామని ఏసీపి తెలిపారు. ఇట్టి తనిఖీ లలో గోదావరిఖని వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు భూమేష్ రమేష్ శ్రీనివాసులు, కోటేశ్వర్, బాంబు స్వాడ్, డాగ్ స్వాడ్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాల సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో పివి రావు 77వ జయంతి వేడుకలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్వర్గీయ పీవీ రావు ఆశయాలను ముందుకు తీసుకుపోతూ మాల కుల బందావులను ఏకతాటి పైకి తీసుకువచ్చి మన హక్కుల కోసం ఉద్యమిద్దామని మాల సంఘం నాయకులు ముక్క సుదర్శన్, ఎరుకల లక్ష్మణరావు పిలుపునిచ్చారు. గోదావరిఖని మెయిన్ చౌరస్తాలోనీ మాల సంఘం కార్యాలయంలో శనివారం పీవీ రావు 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మాల సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని పీవీ రావు చిత్రపటానికి పూలమాల వేసి,చిత్రపటం ముందు పుష్పాలను ఉంచుతూ నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా పీవీ రావు మాల సంఘం ఏర్పా టు, మాలల హక్కుల కోసం అప్పటి ప్రభుత్వాలను ఎదిరి ంచి పోరాడిన తీరును సంఘం నాయకులు నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ పీవీ రావు తన జీవితాన్ని మాలల హక్కుల కోసం, మాల సంఘాన్ని ముందుకు తీసుకువెళ్లడం కోసం త్యాగం చేశారని తెలిపారు. పాలకుల చేతుల్లో ఎన్నో ఎదురు దెబ్బలు తిని మాల సంఘం ప్రతిష్ఠతను కాపాడిన వ్యక్తి పీవీ రావు అని, మాల సంఘం నాయకులంతా ఐక్యతగా ఉండి మన హక్కుల సాధన కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు,పట్టణ అధ్యక్షులు సోగాల వెంకటి,వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్, ప్రధానకార్యదర్శి మల్రి ఐలయ్య,



కోశాధి కారి ఎరుకల లింగమూర్తి, నాయకులు ఈద రాం చందర్, పులి మోహన్, మదాసు రామ్మూర్తి,గడ్డం నారాయణ, కడమండ శ్రీహరి,,పిట్టల వెంకటి,బొమ్మక రాయలింగు, ఆరె దేవకరున, నంది నాగేశ్వర రావు,నూకల మొండి, దాసరి కిష్టయ్య,నంది నరేష్,దాసరి రమేష్, రామస్వామి,తిరుపతి పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తాం..

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**
**సింగరేణి ప్రధాన కార్యాలయం సందర్శించి.. డైరెక్టర్ (పా)తో సమీక్ష.**





**భద్రాద్రి కొత్తగుడెం జిల్లా, మే 10 (అక్షరంన్యూస్)**

కొత్తగూడెం: నల్ల బంగారం వెలికి తీస్తూ.. శ్రమిస్తున్న సింగరేణి కార్మికులకు అండగా నిలుస్తామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అభయమిచ్చారు. శనివారం కొత్తగూడెం లోని సింగరేణి ప్రధాన కార్యాలయానికి వెళ్లి.. ఆ సంస్థ డైరెక్టర్ (పా) కే. వెంకటేశ్వర్లు, జీఎం, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా చూడాలని, కార్మికులకు విధి నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ పరంగా సింగరేణికి పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక సేవలకు గుర్తింపుగా లలిత శ్రీకి డాక్టరేట్ ప్రధానం... సర్వత్ర హర్షం

## డాక్టరేట్ రావడం మరింత బాధ్యత పెంచింది -హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత శ్రీ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ప్రాంతానికి చెందిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ చిప్ప లలిత శ్రీ చేస్తున్న సామాజిక సేవలు గుర్తించి మనం ఫౌండేషన్ సహకారంతో గుడ్ సమ్మెటరేటన్ గ్లోబల్ పీస్ అకాడమీ తీయాలికల్ చికాగో,సౌత్ ఆఫ్రికాలో పని చేస్తు న్న సంస్థ గుర్తించి గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ లలిత శ్రీ కి ప్రధానం చేయనున్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం విజయవాడలో జరిగే సభలో లలిత శ్రీ కి అవార్డు ప్రధానం అందజేయనున్నారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతూ లలిత శ్రీ మహిళలకు,విద్యార్థి విద్యార్థినీలకు,ఉపాధి హామీ కూలీలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ న్యాయవాదుల సహకారంతో గ్రామస్థాయి నుండి పట్టణస్థాయి వరకు గురుకుల ఆశ్రమ పాఠశాలలో మహిళా కార్మిక విద్యార్థి చట్టాలపై అవగాహన కల్పించి వారిలో చైతన్యా న్ని తీసుకువచ్చారు. కరోనా సమయ ంలో పేదలకు నిరాశ్రయులకు నిత్యవసర సరుకులు అన్నదాన కార్యక్ర ˇమాలు చేస్తూ సామాజిక సేవకు రా లుగా గుర్తింపు పొందింది నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌం డేషన్ ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ గా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో చట్టా లపై అవగాహనకు సహకారం అంది స్తున్న ందుకు మనం ఫౌం డేషన్ గుర్తించి గుడ్ సమీరిటన్ చికాగో,సౌత్ ఆఫ్రికా సంస్థ గుర్తి ంచి ఇచ్చిన ఈ గౌరవ డాక్టరేట్ తన బాధ్యతను మరిం త పెంచిందని లలిత శ్రీ అభిప్రా యం వ్యక్తం చేశారు.తనకు సహకారం అందించి ప్రోత్సహి ంచిన హ్యూమన్ రైట్స్ ఫౌం డేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బోయపాటి దాసు కు ఆమె కృతజ్ఞతలు తెలి పారు. లలిత శ్రీకి గౌరవ డాక్టరేట్ లభిం చడం పట్ల పలువురు వై ద్యులు ప్రముఖులు కృతజ్ఞ తలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు









# ప్రజా సమస్యలపై 17న కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి...

**సంవత్సరాలు గడుస్తున్నా హామీలు అమలు పరచడం లేదు .. వై విక్రమ్**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 10 (అక్షరంన్యూస్)**

కొన్ని సంవత్సరాలుగా పేదలకు కొత్త పెన్షన్లు , రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోయింది అని, పోరాటాలు చేస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ తెలిపారు. శనివారం ఖమ్మం అర్బన్ మండల కమిటీ సమావేశం సుందరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ప్రధానమైన రోడ్లుఎన్ ఎస్ టి రోడ్, పిఎస్ టి రోడ్, రైల్వే స్టేషన్ రోడ్, డిపో రోడ్, ఖిల్లా రోడ్ తదితర ప్రధానమైన రోడ్లు విస్తరణకు కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు అని, రహదారులు ఇరుకు కావడంతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు బాగా పెరిగాయని విమర్శించారు. పారిశుద్ధ్యం, స్మశాన వాటికలు, వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ, బస్తీ దవాఖానాలు, వంతెన లు, కోతుల, కుక్కల బెడద తదితర ప్రజా సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బంది పెడుతున్నాయి అని ఆరోపించారు. ఖమ్మం శివారు ప్రాంతాల్లో అభివృద్ధి కి తగిన నిధులు కేటాయింపులో అధికారులు నిర్లక్ష్యంగా వున్నారు అని విమర్శిస్తున్నారు. ఖమ్మం నగరంలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి ఈ నెల 17న ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయాన్ని వేలాది మంది లబ్ధిదారులతో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె మీరా సాహిబ్, అర్బన్ మండల కార్యదర్శి ఉపేందర్, కృష్ణయ్య, నాగేశ్వరరావు, జనార్ధన్, వెంకన్న, మధు, జాన్ బి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన..

## వైరా నూతన ఎస్సై పుప్పాల రామారావు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 10/ వైరా ( అక్షరంన్యూస్)**

వైరా మండలం నూతన సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నియమితులైన పుప్పాల రామారావు శనివారం క్యాంప్ కార్యాలయం నందు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందజేశారు.వారి వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ,గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరావు ,కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డె నారయణరావు ,నియోజకవర్గం మాజీ యూత్ అధ్యక్షులు పమ్మి అశోక్ తదితరులు ఉన్నారు

# అకాల వర్షానికి రైతులకు తీరని నష్టం

**ఉరుములు మెరుపులతో గాలి బీభత్సం**
**పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేదని రైతుల ఆగ్రహం**
**ధాన్యం కనుగోలులో ఆలస్యం వహిస్తున్నారని రైతుల ఆరోపణ**







**పెద్దపల్లి టౌన్ మే 10 అక్షరం న్యూస్**

పెద్దపల్లిలో శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది ఎదురుగాలులు వర్షానికి పెద్దపల్లి పట్టణంలోని బండారి కుంటలో ఒక ఇంటి పైకప్పు కూలీ రోడ్డుపై పడింది కింద ఎవరు లేకపోవడంతొ ప్రాణాపాయం తప్పింది హోర్డింగ్గ్ విరిగి కింద పడిపోయాయి గాలి బీభత్సానికి పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో భారీ వృక్షాలు నేలకు ఒరిగాయి ఒకసారి గా వచ్చిన వర్షానికి రైతులకు తీవ్ర నష్టం జరిగింది వడ్లు కొట్టుక పోయి మట్టిలో కలిసిపోయాయి పెద్దపల్లికి చెందిన అల్లేపు సారయ్య రెండు ట్రాక్టర్ల వడ్లు వర్షానికి కొట్టుకపోయి మట్టిలో కలిసాయని కంటతడి పెట్టుకున్నడు పది ఎకరాల పొలం కౌలుకు పట్టి అమ్మడానికి వ్యవసాయ మార్కెట్ కు తీసుకువస్తే అకాల వర్షంతో నష్టం జరిగిందని వాపోయాడు కొట్టుకపోయిన వడ్లు ఎత్తుకుందామన్న చేతికి రావడం లేదని వాపోయాడు రైతులందరి వడ్లు కొట్టుకపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదనకు గురయ్యారు అలాగే ఎంబడి రాజు తనకున్న రెండు ఎకరాల పొలం శనివారం రోజు కోయడం జరిగిందని వ్యవసాయ మార్కెట్లో అమ్మడానికి తీసుకోవచ్చి ట్రాక్టర్ తో వాటిలో కింద పోయడంతోనే భారీ వర్షం స్టార్ట్ అయిందని ఏం చేయలేని పరిస్థితి నెలకొందని అన్నాడు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని పలువురు రైతులు ఆరోపించారు ప్రతిసారి వడ్లు అమ్మడానికి తీసుకువచ్చినప్పుడు అకాల వర్షాలతో ఇలా వాళ్ళు కొట్టుకపోవడం కొత్తేమీ కాదని ఆరుగాలం పండించిన పంటను అమ్మడానికి తీసుకోవస్తే ఇక్కడ సరైన వసతులు లేక రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని రైతులందరూ ఆగ్రహం చేశారు వడ్ల కనుగోలు తొందరగా జరగడంలేదని వర్షాలు ఉన్నాయని పలువురు రైతులు తెలియజేసిన పట్టించుకోవడంలేదని పైసలు ఇచ్చిన రైతులకే న్యాయం జరుగుతుందని పలువురు రైతులు యాజమాన్యంపై మండిపడుతున్నారు అధికారులు స్పందించి వెంటనే రైతంగానికి న్యాయం చేయాలని కోరారు

# కర్ణాటక రాష్ట్రంలో సత్తా చాటిన తెలంగాణ బిడ్డ...

## హోమియోపతిక్ మెడిసిన్ లో గోల్డ్ మెడల్ సాధించిన.. ఖమ్మం నగరానికి చెందిన తుమ్మలపల్లి చరిత..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 10 (అక్షరంన్యూస్)**

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, కర్ణాటక పరిధిలో బెల్గాం నగరంలో గల ఏ.ఎం. షేక్ హోమియోపతిక్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ అండ్ పీజీ పరిశోధన సెంటర్, లో బ్యాచిలర్ ఆఫ్ హోమియోపతిక్ మెడిసిన్ అండ్ సర్జరీ (బి.హెచ్.ఎం.ఎస్.) అండర్ గ్రాడ్యుయేషన్ లో అత్యధిక మార్కులు సాధించి నెంబర్ వన్ ర్యాంకును ఖమ్మం నగరానికి చెందిన తుమ్మలపల్లి చరిత సాధించారు. హోమియోపతిక్ మెడిసిన్ లో టాపర్ గా నిలిచినందుకుగాను గోల్డ్ మెడల్ తో పాటు, ప్రతిష్టాత్మక డాక్టర్ బత్రాస్ స్కాలర్షిప్ కి ఎంపికైంది. ఈ సందర్భంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్సిటీ హోమియోపతి డీన్ శ్రీమతి. డాక్టర్. సహిదా ఏ. శిరసాంగి చేతుల మీదుగా డిగ్రీ పట్టాను మరియు గోల్డ్ మెడల్ ను చరిత అందుకున్నారు. తుమ్మలపల్లి చరిత దివంగత తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు స్వర్గీయ తుమ్మలపల్లి రామారావు చిన్న కూతురు. ఈమె 2019 సంవత్సరంలో జాతీయస్థాయిలో నీట్ ఎగ్జాం లో ర్యాంక్ సాధించి, కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాంలో బి.హెచ్.ఎం.ఎస్. కోర్సులో జాయిన్ అయింది. తుమ్మలపల్లి చరిత బెల్గాంలో అడ్మిషన్ తీసుకున్న కొద్ది నెలలకే తండ్రి రామారావు అకస్మాత్తుగా మరణించారు. తండ్రి లేని బాధ నుంచి కోలుకొని, తండ్రికిచ్చిన మాటను నిలుపుకొనుటకుగాను మనోధైర్యంతో చదివి అండర్ గ్రాడ్యుయేషన్ నాలుగు సంవత్స రాలలో ప్రతి సంవత్సరం మొదటి ర్యాంకు సాధించింది. కాలేజీ చరిత్రలోనే మొదటిసారిగా కర్ణాటక రాష్ట్రం వారు కాకుండా వేరే రాష్ట్రం వాళ్లు మొదటి ర్యాంకుతో గోల్డ్ మెడల్ సాధించటం ఇదే మొదటిసారి.ఈ సందర్భంగా తుమ్మలపల్లి చరిత మాట్లాడుతూ మేము ఇద్దరం ఆడపిల్లలం అయినా కూడా నా తల్లి,తండ్రి చదువులో మమ్మల్ని బాగా ప్రోత్సహించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అండర్ గ్రాడ్యుయేషన్ లో మొదటి ర్యాంకుతో గోల్డ్ మెడల్ సాధించానని, పీజీ పూర్తి చేసి, నా తండ్రి కోరుకున్న విధంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మొదటి ర్యాంకు తో గోల్డ్ మెడల్ సాధించిన తుమ్మలపల్లి చరితను కాలేజీ యాజమాన్యం ప్రత్యేకంగా సత్కరించింది. ఈ కాన్వకేషన్ కార్యక్రమంలో తల్లి విజయలక్ష్మి తో పాటు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఎస్సై పొదిలి వెంకన్నని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీపీ నాయక్..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 10/ వైరా (అక్షరంన్యూస్)**

ఇటీవల బోనకల్ ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పొదిలి వెంకన్న ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీపీ నాయక్. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. బదులుగా వెంకన్న బీపీ నాయక్ వర్కింగ్ స్టయిల్ గురించి మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.



# 3 రోజులలో మస్తానీకుంటకు నీరు విడుదల....





**ఖమ్మం 0స్టాఫ్ రిపోర్టర్ మే 10 (అక్షరంన్యూస్)**
మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మూడు రోజులలో మస్తానీ కుంటకు నీరు విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం మంత్రి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా వద్ద గల గ్రావిటీ 5 కేనాల్, బావోజితండా వద్ద గల రేగులకుంట చెరువు సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేపడుతున్నామని తెలిపారు.

రేగుల కుంట చెరువు నుండి నీరు సర్ ప్లస్ అయి నల్లకుంట చెరువు, మల్లెపల్లికు చేరుకుంటున్నాయని అన్నారు. 3 రోజుల వ్యవధిలో మస్తానీకుంట, మంచుకొండకు నీరు విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.రూ. 66.33 కోట్ల ఖర్చుతో మంచుకొండ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ తో 2400 పైగా ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. కొత్త పనులను చేపట్టి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతుల సహకారంతో పైప్ లైన్ వేయడం పూర్తిచేస్తున్నట్లు, రాబోయే వానాకాలం పంట సీజన్ నుండి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు.

ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, డిఇ ఝూన్సీ, ఏడిఏ వెంకటేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కూరగాయల సాగుతో పాటు పలు పంటలకు రాయితీలు
## మల్బరీ తోటలపై దృష్టి సారించిన అధికారులు
## సబ్సిడీపై డ్రిప్ మంజూరుకు ప్రభుత్వ నిర్ణయం

**గతంలో బత్తాయి తోటలు పెద్ద సంఖ్యలో ఉండేవి. రానురానూ తోటలు తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో ఉద్యాన పంటల్లో భాగంగా అన్నింటి సాగుకు ప్రోత్సాహకాలు ఇస్తూ రైతులకు ప్రయోజనం చేకూర్చాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో అమలు.. రాష్ట్ర ప్రభుత్వం 2025-26లో ఉద్యాన పంటల ప్రణాళికను వెల్లడించింది**

ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. అందుకు అనుగుణంగా ఉద్యాన పంటల సాగుకు మార్గదర్శకాలను విడుదల చేసింది. రైతుల ప్రయోజనం కోసం ఈ సారి రెండు నెలల ముందే అధికారులు ఈ ప్రణాళికను రూపొందించారు. ప్రధానంగా కూరగాయల సాగు గణనీయం గా పడిపోతుండటంతో, వీటి విస్తీర్ణాన్ని పెంచేందుకు నిర్ణయించారు.హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల సరిహద్దులోని నల్లగొండ, యాదాద్రి జిల్లాల్లో కూరగాయల సాగు పెంచాల్సిన అవసరంపై అధికారులు ఇప్పటికే నివేదిక సిద్ధం చేశారు. ఈ రెండు జిల్లాతో పాటు సూర్యాపేట జిల్లాలో కూడా ఉద్యాన పంటలను పెద్ద సంఖ్యలో ప్రోత్సహించనున్నారు. కేవలం బత్తాయి, నిమ్మ పంటలేగాక ఇతర పంటలను కూడా విస్తరిస్తే రైతులు ఆర్థికంగా లబ్ధి పొందే అవకాశాలు ఉంటాయి. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేసి కార్యాచరణకు ఆమోదం తెలిపింది. గతంలో బత్తాయి తోటలు పెద్ద సంఖ్యలో ఉండేవి. రానురానూ తోటలు తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో ఉద్యాన పంటల్లో భాగంగా అన్నింటి సాగుకు ప్రోత్సాహకాలు ఇస్తూ రైతులకు ప్రయోజనం చేకూర్చాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

2025-26 ఆర్థిక సంవత్సరంలో అమలు.. రాష్ట్ర ప్రభుత్వం 2025-26లో ఉద్యాన పంటల ప్రణాళికను వెల్లడించింది. ఆయిల్‌పామ్ సాగును విస్తరించడంలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సూక్ష్మనీటి పారుదల పథకం సమన్వయంతో మూడు జిల్లాల్లో దాదాపు 15వేల ఎకరాలకు లబ్ధిదారులకు మొక్కలను పంపిణీ చేయనున్నా రు. నల్లగొండ జిల్లాలో 6500 ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నాటేలా అధికారులు ప్రణాళికలను రూపొందించారు. డ్రిప్‌ను సైతం రాయితీపై అం దించనున్నారు. రైతులు ముందుకు వస్తే సుమారు 12.50లక్షల ఎకరాలకు రాయితీపై డ్రిప్ అందించనున్నారు. ఆయిల్‌పామ్ మొక్కలకు ఇప్పటికే రాయితీ ఇస్తున్నారు. పీఎంకేఎసవై (ప్రైమ్‌మినిస్టర్ క్రిషి సించాయి యోజ న) కింద పండ్ల తోటలతో పాటు కూరగాయలకు, మిరప, ఆయిల్‌పామ్ సాగుకు బిందు, తుంపర సేద్యాన్ని రాయితీపై పరికరాలు అందించనున్నా రు. ఎస్సీ, ఎస్టీలకు 100శాతం రాయితీ, బీసీ, సన్నచిన్నకారు రైతులకు 90శాతం, ఇతర రైతులకు 80శాతం రాయితీ ఇవ్వనున్నారు.

సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకంలో.. సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం (ఎంఐడీహెచ్)లో భాగంగా పండ్ల తోటలతో పాటు పూల తోటల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు. కొత్త పండ్ల తోటలు బొప్పాయి, అరటి, అల్లనేరడు, సీతాఫలం, మామిడి, నిమ్మ, జామ, బత్తాయితో పాటు పూల సాగుకు 40శాతం రాయితీ వర్తింపజేయనున్నారు. అదేవిధంగా వంగతోటలతో పాటు టమాట, పచ్చిమిర్చి, కూరగాయ ల నారు కూడా ఈ పథకం కింద రైతులకు సరఫరా చేస్తారు. పాత తోటలు అంటే మామిడి, బత్తాయి పునర్జీవం కింద 40శాతం రాయితీ ఇస్తారు. పాలీ, గ్రీన్‌హౌస నిర్మాణం, మల్చింగ్ పద్ధతిలో సాగుకు 50శాతం రాయితీ ఇవ్వనుండగా, సమగ్ర తెగులు నివారణకు, సమీకృత పోషణ నిర్వహణకు 50శాతం రాయితీ ఇవ్వనున్నార ు. ఉద్యాన పంటల రైతులకు ట్రాక్టరు, పవర్‌టిల్లర్, పవర్ వీడర్, రష్ కట్టర్, పవర్డ్ నాప్‌సాక్ట్ స్ప్రేయర్, పవర్ అపరేటేడ్ స్ప్రేయర్లను కేటాయిస్తారు. అదేవిధంగా వర్మీకంపోస్టు యూనిట్లకు 50శాతం రాయితీ ఇవ్వనున్నారు.మల్బరీ, వెదురు, తీగజాతి సాగుపై దృష్టి.. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కెవీవై) కింద శాశ్వత పందిరి పద్ధతిలో తీగజాతి కూరగాయల సాగును ప్రోత్సహించనున్నారు. వీటికి కూడా 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. నల్లగొండ జిల్లాలో ఇప్పటి వరకు 300యూనిట్లు కేటాయించారు. దీంతో పాటు రాష్ట్రీయ వెదురు మిషన్ (ఎస్‌బీఎం) కింద వెదురు మొక్కలను పెంచేందుకు ప్రోత్సాహకం అందించనున్నారు. ఎకరానికి 50శాతం రాయితీపై రూ.14,400లు రైతులకు అందజేస్తారు. దీంతోపాటు మల్బరీ తోటలను విస్తరించాలని నిర్ణయించారు. కొత్త మల్బరీ తోటల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ఎకరానికి రూ.60వేల నుంచి రూ.78వేలు, అదేవిధంగా రూ.2.25లక్షల నుంచి రూ.2.90లక్షలు రేరింగ్ షెడ్ నిర్మాణంతో పాటు క్రిమిసంహారక మందుల సరఫరా, ఉద్యాన యాంత్రీకరణ పరికరాలకు 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. మల్బరీ సాగు ద్వారా పట్టు పురుగులు ఉత్పత్తి చేసే రైతులకు పట్టుగూళ్లకు కిలోకు రూ.75ను ప్రోత్సాహకంగా అందించనున్నారు. నల్లగొండతో పాటు సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో ఉద్యాన పంటలు విస్తరించేందుకు కొత్తగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకెళ్లనున్నారు. సూర్యాపేట జిల్లాలో 15వేల ఎకరాలలోపు పండ్ల తోటలు ఉండగా, కూరగాయల సాగు 3వేల వరకు ఉంది. ఇకపై ప్రతీ మండలంలో అదనంగా 50 ఎకరాల్లో కూరగాయల సాగు చేపట్టనున్నారు. యాదాద్రి జిల్లాలో సైతం 2025-26కు సంబంధించి ఉద్యాన పంటలు విస్తరింపచేసేలా కార్యచరణ సిద్ధమైంది.

రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి : పి.అనంతరెడ్డి, ఉద్యాన,పట్టుపరిశ్రమల అధికారి, నల్లగొండ.. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఉద్యాన పంటలతో పాటు కూరగాయల సాగుకు, ఇతర పంటల సాగుకు ప్రోత్సాహం అందుతుంది. ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. డ్రిప్‌ను కూడా సబ్సిడీపై అందజేస్తాం. ఆయిల్‌పామ్ సాగును విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం.

## కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ఇంకెప్పుడు పూర్తి చేస్తారు..?

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అసంతృప్తి..
### భద్రాచలం రోడ్డు స్టేషన్ పనుల జాప్యంపై ఆగ్రహం
### త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు.



**భద్రాద్రి కొత్తగుడెం జిల్లా, మే 10 (అక్షరంన్యూస్)**
కొత్తగూడెం: భద్రాచలం రోడ్డు ( కొత్తగూడెం) రైల్వే స్టేషన్ పనులు పూర్తి చేయడంలో జరుగుతున్న జాప్యంపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఈ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. అనుకున్న సమయంలో పనులు జరగకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని రైల్వే ఉన్నతాధికారులకు ఫోన్ చేసి.. వారి దృష్టికి తీసుకెళ్లారు. కాంట్రాక్టర్ తో మాట్లాడి.. పనులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయని ప్రశ్నించారు. ఇకనైనా.. త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీ వెంట మాజీ జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, ఊకంటి గోపాల్ రావు, మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఆవేదన

**హైదరాబాద్**
సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సర్వీసు (30-40 సంవత్సరాలు) వరకు ఉంటుంది. ఆ క్రమంలో పిల్లల చదువుల, పెళ్లిళ్ల కోసం కొందరు, ఇళ్లు కట్టుకొని, కొనుక్కొని ప్రశాంతంగా జీవించాలని మరి కొందరు జీపీఎఫ్, సరెండర్, ఎన్‌క్యాషమెంట్ లీవులు, గ్రాట్యూటీ రూపంలో డబ్బులు దాచుకుంటారు

విశ్రాంత ఆవేదన ఒక్కొక్కరికీ రూ50నుంచి 70లక్షల వరకు బకాయిలు సంవత్సరంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,037మంది రిటైర్డ్ ఇప్పటికీ అందని ప్రయోజన బకాయిలు సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సర్వీసు (30-40 సంవత్సరాలు) వరకు ఉంటుంది. ఆ క్రమంలో పిల్లల చదువుల, పెళ్లిళ్ల కోసం కొందరు, ఇళ్లు కట్టుకొని, కొనుక్కొని ప్రశాంతంగా జీవించాలని మరి కొందరు జీపీఎఫ్, సరెండర్, ఎన్‌క్యాషమెంట్ లీవులు, గ్రాట్యూటీ రూపంలో డబ్బులు దాచుకుంటారు. అన్ని కలిపి ఒక్కొక్కరికి రూ.50నుంచిరూ. 70లక్షల వరకు దాచుకున్న డబ్బులను రిటైర్మెంట్ అయిన నెలకు లేదంటే రెండు నెలల్లో ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. సంవత్సరం దాటినా తాము దాచుకున్న డబ్బులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో రిటైర్ అయిన ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము దాచుకున్న డబ్బు కోసం నిరసన తెలపాల్సి రావడం బాధాకరమని పేర్కొంటున్నారు. దాచుకున్న డబ్బులు అవసరానికి వస్తాయని ఆశపడ్డామని తెలిపారు.నిరసనలు చేయాల్సిరావడం బాధాకరం : మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి.. 2021నుంచి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఇబ్బందులు రిటైర్ అయిన వారు ఇబ్బందులు పడాల్సి వస్తుందని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. సకాలంలో బెనిఫిట్స్ ఇవ్వాలని గతంలో శాసనమండలిలో మాట్లాడినట్లు 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు. ఏప్రిల్ నెలలో ఇందిరా పార్కు వద్ద రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం పెన్షనర్లు సమావేశం నిర్వహించాల్సి వచ్చిందని, బెనిఫిట్స్ కోసం డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.తాము దాచుకున్న సొమ్ము (డబ్బు) కోసం రిటైర్డ్ ఉద్యోగులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2024 జనవరి నుంచి 2025 ఏప్రిల్ వరకు 1,037మంది ఉద్యో గ, ఉపాధ్యాయులు రిటైర్ అయ్యా రు. పిల్లల చదువులు, పెళ్లిళ్ల కోసం కొందరు, ఇళ్లు కట్టుకొని, కొనుక్కొని ప్రశాంతంగా జీవించాలని మరి కొందరు జీపీఎఫ్, సరెండర్, ఎన్‌క్యాషమెంట్ లీవులు, గ్రాట్యూ టీ రూపంలో డబ్బులు దాచుకున్నా రు. ఆ డబ్బులు చేతికి అందకపోవ డంతో నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికైనా సీనియారిటీ ప్రాతిపదికన బెనిఫిట్స్ ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తే ఇబ్బందులు ఉండవు.. నేను సూర్యాపేట జిల్లా కోదాడ మండలం తమ్మరహైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేసి 2024 మేలో రిటైర్డ్ అయ్యా. ఉద్యోగ విరమణ చేసి సంవత్సరం అయినా నేటికీ రిటైర్మెంట్ ప్రయోజనాలు అందలేదు. రిటైర్‌కు ముందు జీతం లక్ష వచ్చేది. ఇంటి కోసం రుణం తీసుకున్నాను. రుణం కింది రూ.40 వేలు కట్ అయ్యేది. రిటైర్ అయ్యాక జీతం రూ.50వేలు వస్తోంది. లోన్ కింద రూ.40వేలు పోతే, మిగిలేది రూ.10 వేలు. వాటితో కుటుంబం ఎలా గడవాలి. అంతేకాక వయస్సు రీత్యా ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. ఆస్పత్రికి వెళ్లలన్నా డబ్బులు ఉండడం లేదు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తే ఇబ్బందులు ఉండవు. దాచుకున్న డబ్బుల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది.అప్పు ఇచ్చినవారు అడుగుతున్నారు..


# స్లిమ్‌గా.. స్టైలిష్‌గా..

ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్కస్టైలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా!



ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు. ఇక ఇతర స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్ బరువు 163 గ్రాములు. ఫ్లాట్-ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ.79,999.

# ఎండలో పావుగంటైనా..



నమస్తే మేడం. వేసవిలో ఎండలు ఎక్కువగా ఉంటాయి కదా! ఇతర దేశాల్లాగే మనమూ ఈ సమయంలో శరీరానికి విటమిన్-డిని ఎక్కువగా అందించవచ్చా. అలా అయితే ఏ సమయంలో ఎండలో గడపాలి. దాన్ని శోషించుకునేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుపగలరు. మనది సమశీతోష్ణ మండలం. చక్కగా సూర్యుడు ప్రతిరోజూ ఉదయించి ఎన్నో గంటలు ఉంటాడు. నిజానికి ఇలాంటి వాతావరణంలో విటమిన్-డి లోపం రాకూడదు. కానీ మనం కేవలం నీడ పట్టునే ఉండటం వల్ల ఈ సమస్య వస్తుంది. సహజంగా సూర్యకాంతి నేరుగా చర్మానికి తాకినప్పుడు శరీరంలో విటమిన్-డి ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఒక రోజులో కనీసం పావుగంట ఇలా శరీరం మీద ఎండ పడేలా చూసుకోవాలి. భారతదేశంలో ఉన్నవాళ్లకు ఏడాదంతా విటమిన్-డి వస్తుంది. మంచు దేశాల్లోలాగా మనకు ఎండకాలంలో మాత్రమే ప్రత్యేకంగా ఇది అందుతుంది అన్నది ఏం ఉండదు. కాకపోతే వేసవిలో పగటి సమయం ఎక్కువగా ఉండటం వల్ల సాధారణం కన్నా ఎక్కువగా ఎండకు ఎక్స్‌పోజ్ అవుతాం. కాబట్టి ఈ సమయంలో విటమిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇక, వేసవిలో విటమిన్-డి కావాలనుకున్నప్పుడు ఉదయం ఆరున్నర ఏడు నుంచి తొమ్మిది గంటల మధ్య, సాయంకాలం అయిదు తర్వాత ఎండలో ఉండటం మంచిది. వేడి ఎక్కువ ఉన్న సమయంలో బయటికి వెళ్లకపోవడమే ఉత్తమం. లేకపోతే శరీరం డీ హైడ్రేషన్ బారినపడే ప్రమాదం ఉంటుంది. ఇక విటమిన్-డి శోషణలో చర్మపు రంగు అన్నది కూడా ముఖ్యమే. అంటే లేత రంగు చర్మ ఛాయ ఉన్నవాళ్లతో పోలిస్తే ముదురు రంగు చర్మం ఉన్నవాళ్లలో డి విటమిన్ శోషణకు ఎక్కువ సమయం పడుతుంది. అందుకే తెల్లవాళ్లతో పోలిస్తే మనలాంటి ఆసియా దేశాల వారు మరికాస్త ఎక్కువ సేపు ఎండలో గడపాలి. అలాగే విటమిన్-డి మన శరీరంలో సమృద్ధిగా తయారవ్వాలంటే పండ్లూ, ఆకుకూరలూ, మాంసకృత్తులూ కలగలిపిన సమతులాహారం తీసుకోవడం తప్పనిసరి.

# ఇంట్లోనే సముద్ర స్నానం

ఏడాదికి ఒక్కసారైనా సముద్ర స్నానం చేయాలని పెద్దలు అంటుంటారు. శాస్త్రపరంగా ఎలా ఉన్నా.. సైన్స్ పరంగా మాత్రం సాగర స్నానంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, సముద్ర స్నానం వీలుకానివాళ్లు.. ఇంట్లో నీటిలోనే కొద్దిగా ఉప్పును కలుపుకోవాలని సలహా ఇస్తున్నారు. 'ఉప్పు నీటి' స్నానం.. ఆరోగ్యానికి అనేక విధాలుగా మంచిదని అంటున్నారు. జోర్డాన్ సరిహద్దులో ఉండే డెడ్‌సీ (మృత సముద్రం) సందర్శనకు ఏటా లక్షలమంది పర్యాటకులు తరలివస్తుంటారు. లవణీయత (ఉప్పు శాతం) అత్యధికంగా ఉండే ఈ సముద్రపు నీటితో స్నానం చేస్తే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అనేక పరిశోధనల్లోనూ తేలింది. మరి.. ఇలాంటి ప్రయోజనాలే ఇంట్లోనే పొందాలంటే.. నీటిలో కొద్దిగా ఉప్పు కలుపుకొంటే చాలు. మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో నిండి ఉండే ఉప్పు.. శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మంపై ఉండే మృతకణాలు పూర్తిగా తొలగిపోతాయి. వేసవిలో చెమట అధికంగా పడుతుంది. దీనివల్ల రింగ్‌వార్మ్, దురద లాంటి చర్మ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఉప్పు నీటితో స్నానం.. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉప్పులో ఉండే యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మాన్ని మరింత ప్రకాశవం తంగా మారుస్తాయి. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పుల నుంచి ఉప్పునీటి స్నానం ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే.. వాపులు కూడా తగ్గుతాయి. ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పును కలిపేస్తే.. అలసట, ఒత్తిడి దూరం అవుతుంది.



శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఉప్పునీటి స్నానం సాయపడుతుంది.

# పెసర ఉప్మా బైట్స్

ద

కావలసిన పదార్థాలు

ఉప్మారవ్వ: కప్పు

పెసర్లు: రెండు కప్పు

బియ్యం: అరకప్పు

జీలకర్ర: పావు స్పూను

అల్లం : చిన్న ముక్క

పచ్చిమిరపకాయలు: రెండు

పోపు గింజలు: స్పూను

నూనె: టేబుల్ స్పూను

ఉప్పు: తగినంత

తయారీ విధానం: పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి. పొయ్యి మీద చిన్న గిన్నె పెట్టి అందులో నూనె వేసి కాగాక పోపు గింజలు వేయాలి. అందులో రెండున్నర కప్పుల నీళ్లు పోసి, ఉప్మాకు తగినంత ఉప్పు వేసి ఉప్మారవ్వ పోసి ఉండలు కట్టకుండా కలపాలి. ఉడికిన తర్వాత దించేయాలి. ఇది కాస్త జారుడుగా ఉంటే మేలు. ఇప్పుడు పొయ్యి మీద పెనం పెట్టి పెసరపిండి అట్టు పోసి, ఉప్మా దాని మీద పల్చగా రాయాలి. తీసిన తర్వాత రోల్‌లాగా గుండ్రంగా చుట్టి, రెండు అంగుళాల ముక్కలుగా కోసి మరోసారి పెనం మీద రెండు వైపులా వేయించాలి. చట్నీతో సర్వ్ చేస్తే టిఫిన్ పెసరట్టు కాస్తా స్నాక్ పెసర ఉప్మా అయిపోతుంది!



# ద్రాక్ష కారం

**ద్రాక్ష కారం ఎండుద్రాక్షలు, ఎండు మిరపకాయలను ఒక గిన్నెలో వేసి, వేడి నీళ్లు పోసి ఒక పావు గంట నానబెట్టుకోవాలి. వీలైతే ఇక్కడ ఎండు మిరప స్థానంలో, పండు మిరపకాయలు కూడా వాడవచ్చు. అవి అయితే నానబెట్టనక్కర్లేదు.**

ద్రాక్ష కారం

కావలసిన పదార్థాలు:

ఎండుద్రాక్ష: ఒక కప్పు

నిమ్మకాయలు: రెండు

బెల్లం: చిన్న ముక్క (ఇష్టముంటే)

ఎండు మిరపకాయలు: నాలుగైదు (పండు మిరపకాయలైనా సరే)

ఉప్పు: తగినంత

తయారీ విధానం: ఎండుద్రాక్షలు, ఎండు మిరపకాయలను ఒక గిన్నెలో వేసి, వేడి నీళ్లు పోసి ఒక పావు గంట నానబెట్టుకోవాలి. వీలైతే ఇక్కడ ఎండు మిరప స్థానంలో, పండు మిరపకాయలు కూడా వాడవచ్చు. అవి అయితే నానబెట్టనక్కర్లేదు. ద్రాక్ష మెత్తబడ్డాక%ొ% నీళ్లలోంచి తీసి, మిరపకాయలతో కలిపి మెత్తగా గ్రైండ్ చేయాలి. అందులో కొద్దిగా ఉప్పు, రెండు నిమ్మకాయల రసం పిండి కలపి మరోసారి తిప్పాలి. ఇష్టమున్న వాళ్లు వీటితో పాటుగానే చిన్న బెల్లం ముక్కను కూడా వేసి మిక్సీ పట్టుకోవచ్చు. తియ్య తియ్యగా, పుల్ల పుల్లగా, కారం కారంగా ఉండే ఈ చట్నీ చపాతీలు, పరాఠాలు, దోశల్లాంటి వాటికి సూపర్ కాంబినేషన్‌లా ఉంటుంది. బ్రెడ్ మీద రాసుకుని తిన్నా బాగుంటుంది.



# మష్రూమ్ టోస్ట్

కావలసిన పదార్థాలు

మష్రూమ్స్ (పుట్టగొడుగులు): ఒక కప్పు, బ్రెడ్‌ట్కస్లైసెస్: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి, క్యాప్సికమ్: ఒకటి, వెన్న: అర కప్పు, క్రీమ్ చీజ్: అర కప్పు, మిరియాల పొడి: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, వెల్లుల్లి రెబ్బలు: నాలుగు.

తయారీ విధానం..మష్రూమ్స్‌ను ముక్కలుగా చేసుకోవాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి ఒక టేబుల్ స్పూన్ వెన్న వేసి వేడయ్యాక సన్నగా తరిగిన వెల్లుల్లి, మష్రూమ్ ముక్కలు, క్యాప్సికమ్, ఉల్లిగడ్డ ముక్కలు వేసి బాగా వేయించాలి. అన్నీ బాగా వేగాక మిరియాల పొడి, ఉప్పు వేసి మరో రెండు నిమిషాలు వేయించి దించేయాలి. బ్రెడ్ ట్కస్లైస్‌పై క్రీమ్ చీజ్ రాసి, మష్రూమ్ మిశ్రమం పరిచి, పైనుంచి మరో ట్కస్లైస్ ఉంచాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి, అప్పటికే తయారు చేసి పెట్టుకున్న బ్రెడ్ ట్కస్లైసెస్‌ను రెండు వైపులా వెన్న వేసి కాల్చుకుంటే మష్రూమ్ టోస్ట్ రెడీ.



## రోడ్డు దాటుతుండాగా గుర్తు తెలియని వాహనం డీకొని వ్యక్తి మృతి



చొప్పదండి/ కరీంనగర్,మే 10 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలం ఆర్నకొండకు చెందిన చికట్ల శంకరయ్య అర్నకొండ శివారులోని మామిడి తోటలో నీళ్లు కట్టి కమ్మరిఖాన్‌పేట ఎక్స్‌రోడ్ వద్ద గల టీ స్టాల్‌లో టీ తాగి రోడ్డు దాటుతుండగా ధర్మారం నుంచి కరీంనగర్ వైపు వస్తున్నా ఎథో గుర్తు తెలియని వాహనాన్ని డ్రైవర్ నిర్లక్ష్యంగా, అజాగార్థగా నడుపుతు డీకోనగా,రోడ్డుపై కిందపడి తల వెనుకభాగంలో గాయం అవ్వగా స్థానికులు 108 కి కాల్ చేసి అంబులెన్స్‌లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతు శంకరయ్య చనిపోయాడని, శంకరయ్య కూతురు ప్రేమలత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు.

## సోషల్ మీడియాలో వచ్చే పుకార్లని నమ్మవద్దు

- చొప్పదండి పోలీసులు వెల్లడి



చొప్పదండి /కరీంనగర్ మే 10(అక్షరం న్యూస్ )

చొప్పదండి పోలీసుల వారి ఆద్వర్యంలో భారతదేశం, పాకిస్తాన్ నడుమ జరుగుతున్న యుద్ధ ఉద్రిక్తలను పురస్కరించుకొని ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని మతాలవారు సోదరభావంతో, మథాలకి అతిథంగా నడుచుకోవాలని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మొద్దని, ఒకరిపై ఒకరు రెచ్చగొట్టే ప్రసంగాలు, సోషల్ మీడియా పోస్టులు చేసుకోవద్దని,మథాలను ఉద్దేశించి కించపరిచే విధ%శీ%గా ఎవరు కూడా వ్యవహరి%శీ%చకుడదని పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమములో చొప్పదండి సీఐ ప్రకాష్‌గౌడ్, ఎస్ఐలు సురేందర్, మనీషా, పీస్ కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధువులను ఆశీర్వదించిన... టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు,



- మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్.

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 10/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు కు చెందిన జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ గుత్తికొండ వీరబాబు సోదరుడు వినోద్ కుమార్ మరియు 13వ వార్డుకు చెందిన ముచ్చు వెంకటేశ్వర్లు కూతురు మెరిసి వివాహవేడుక స్థానిక ఎన్విఎస్ గార్డెన్ నందు నిర్వహించడం జరిగింది. ఈ వివాహ వేడుకలు టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల. సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, బోళ్ల గంగారావు, పమ్మి.అశోక్, కట్ల శ్రీకాంత్, గుడిమల్ల రత్తయ్య, రేచర్ల పుల్లయ్య, ఎస్కే మోషిన్, యామాల భాస్కర్, యామాల కిరణ్, రేచర్ల వెంకటేష్, బండ్ల కృష్ణ,ఆకుల అప్పారావు, వీసం జై జై రావు, దగ్గుపాటి సుదర్శన్,ఖంభంపటి పాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .

## పొట్లపల్లి సీతామహాలక్ష్మి కి ఘన నివాళు లు అర్పించిన...టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 10( అక్షరంన్యూస్)

సత్తుపల్లి: గంగారం గ్రామంలో ఇటీవల మరణించిన పొట్లపల్లి సీతామహాలక్ష్మి చిత్రపటానికి ఘన నివాళులు టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు అర్పించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామ పెద్దలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన..టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా, ఎమ్మెల్యే జారే





మ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 10 (అక్షరంన్యూస్)

చంద్రుగొండ: ఎర్రగుంట గ్రామం లో జరుగుతున్న గద్దె నరసింహా రావు, కృష్ణవేణి దంపతుల కుమారుని వివాహ మహోత్సవ వేడుక లో పాల్గొని వధువు వరులను టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వారు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## పరిమి హేమంత్‌కి ఘన నివాళులు అర్పించిన.. టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 10 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: కాకర్లపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పరిమి హేమంత్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు .పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు

## వినూత్న ప్రచారం... యువతకు సందేశం





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 10 (అక్షరంన్యూస్)

మద్యం వద్దు ఆరోగ్యం ముద్దు అంటూ సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం

గోరంట్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ వినూత్న ప్రచారం నిర్వహించారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు వారాంతపు సంతలో మాదకద్రవ్యాలపై శనివారం ఫ్లెక్సీలో కరపత్రాలతో యువత మేలుకో డ్రగ్స్ ను తరిమేద్దాం విజయం సాధిద్దామని కోరుతూ రద్దీ ప్రాంతాల్లో మైక్ లో ప్రచారం నిర్వహించారు యువతను సన్మార్గంలో నడిపించేందుకు తన వంతు గా జాతర జరిగే సంతాలలో ఆయా ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ తాత రవీందర్ సొంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి వారి వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న... టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 10 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: కాకర్లపల్లి గ్రామం లో జరుగుతున్న పొదిలి వెంకటేశ్వరరావు, మరేశ్వరి దంపతుల కుమార్తె వివాహ మహోత్సవ వేడుక లో పాల్గొని వధువు, వరులను టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు . ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## భారత్-పాక్‌ల మధ్య సయోధ్య కుదురుస్తాం

**పెద్దన్న పాత్ర కోసం చైనా తహతహ**

న్యూఢిల్లీ,మే10( అక్షరంన్యూస్) భారత్- పాకిస్థాన్ ల మధ్య సమస్యకు ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని చైనా పేర్కొంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో బీజింగ్ ఈమేరకు పేర్కొనడం గమనార్హం. ఇరుదేశాలు సంయమనం పాటించాలని చైనా విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. భారత్- పాక్‌ల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. శాంతి, స్థిరత్వం కోసం ఇరుదేశాలు సమయమనం పాటించాలని కోరుతున్నాం. శాంతియుత మార్గాలతో సమస్యలను పరిష్కరించుకోవాలి. ఉద్రిక్తతలను తీవ్రతరం చేసే చర్యలను తగ్గించుకోవాలని సూచిస్తున్నాం. ఈ ఉద్రిక్తతలను తగ్గించాలని అంతర్జాతీయ సమాజం కూడా ఆశిస్తోంది. ఈ సమస్య ముగింపునకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం' అని బీజింగ్ పేర్కొంది. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'పేరుతో పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాల లక్ష్యంగా దాడులు చేసింది. దీంతో భారత్- పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి.

## కాల్పుల విరమణకు అంగీకారం

- **శాంతికి ఎప్పడూ పాక్ కట్టుబడి ఉంటుంది**
- **అమెరికాను కాళ్లావేళ్లా పడ్డ పాక్ ప్రభుత్వం**
- **చివరకు శాంతి వచనాలు ప్రకటించిన పాక్ మంత్రి దార్**

ఇస్లామాబాద్,మే10 అక్షరంన్యూస్)

కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించినట్టు పాక్ ప్రకటించింది. తక్షణం కాల్పులను విరమించేందుకు భారత్ కూడా అంగీకరించిందని పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్ పేర్కొన్నారు. పాక్, భారత్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ ప్రాంతంలో శాంతి స్థాపన, భద్రతకు పాక్ ఎప్పుడూ కృషి చేస్తూనే ఉంది. తన సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా శాంతిస్థాపనకు ప్రయత్నిస్తుందని ఎక్స్ వేదికగా విదేశాంగ మంత్రి ఓ పోస్టు పెట్టారు.

శనివారం వరకూ భారత్, పాక్ మధ్య తీవ్రస్థాయి ఉద్రికత్తలు నెలకొన్న విషయం తెలిసిందే. మూడు రోజుల నుంచీ పాక్ మిసైళ్లను ధ్వంసం చేస్తున్న భారత్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇకపై జరిగే ప్రతి ఉగ్రవాద చర్యను యుద్ధ చర్యగా భావిస్తామని భారత వర్గాలు పేర్కొనడం ఒక్కసారిగా పరిస్థితిని మార్చేసింది. భారత్ భారీ ఆపరేషన్‌కు సిద్ధమవుతోందన్న సంకేతాలు వెలువడ్డాయి. అయితే, యుద్ధం తప్పదని అనుకుంటున్న తరుణంలో భారత్, పాక్ యుద్ధ ప్రకటనకు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు పేర్కొనడం ఆ వెంటనే పాక్ స్పందించడం ఆసక్తికరంగా మారింది. భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు క్రమంగా యుద్ధం దిశగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇరు ప్రాంతాల్లో దాడులు కొనసాగుతుండగా, సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో యుద్ధ వాతావరణం పెరుగుతోంది. ఇదే సయమంలో పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో మాట్లాడుతూ, భారతదేశం తన దాడుల చర్యను ఆపితే, పాకిస్తాన్ కూడా అదే చేస్తుందన్నారు. ఈ ప్రకటన, పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చకుండా సంయమనం పాటించాలనే సంకేతాన్ని ఇస్తుందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం భారత్ పాకిస్తాన్‌లోని మూడు కీలక వైమానిక స్థావరాలపై దాడులు చేసింది. ఈ స్థావరాలు షోర్కోట్‌లోని రఫీకీ ఎయిర్‌బేస్, చక్వాల్‌లోని మురిద్ ఎయిర్‌బేస్, రావల్పిండిలోని నూర్ ఖాన్ (చక్లాలా) ఎయిర్‌బేస్‌లు ఉన్నాయి. భారత్ గగనతల-ఉపరితల క్షిపణులతో ఈ దాడులు చేసింది. దీంతో పెద్ద ఎత్తున నష్టం ఏర్పడింది. అయినప్పటికీ పాకిస్తాన్ మాత్రం తమ వైమానిక దళ ఆస్తులు సురక్షితంగా ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తోంది. ఎంత నష్టం జరిగినా కూడా పాకిస్తాన్ మాత్రం అదే పాట పాడుతోంది. మరోవైపు పాకిస్తాన్ తీరును చూసి టర్కీ సహా ఏ దేశాలు కూడా సపోర్ట్ చేయడం లేదు. చైనా పరోక్షంగా సపోర్ట్ చేస్తున్నా కూడా ప్రస్తుతం మాత్రం పాకిస్తాన్ ఏకాకిగా మారిపోయింది. ఉద్రిక్త పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో తమ దేశాన్ని కాపాడాలని పాకిస్తాన్.. అగ్రరాజ్యమైన అమెరికాను వేడుకుంది. ఈ క్రమంలో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి ఇషాక్ దార్ ఫోన్ ద్వారా మాట్లాడారు. ఇండియాతో శాంతి ఒప్పందం కుదుర్చాలని వేడుకున్నారు. ట్రంప్ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. కానీ బేరసారాల కోసం వెళ్లిన పాకిస్తాన్‌కు ఇక్కడ కూడా ఎదురుదెబ్బ తగిలింది. ఈ విషయంలో మాత్రం పాకిస్తాన్ వెనక్కి తగ్గాలని మార్కో రూబియో సూచించారు. ముందుగా దాడులు చేసింది పాకిస్తాన్ కాబట్టి, భారత్ విషయంలో తప్పులేదన్నారు. ఈ క్రమంలో భారతదేశం తన దాడుల చర్యను ఆపేస్తే, మేము కూడా ఆపేస్తామని పాక్ ఉపప్రధాని అన్నారు. అందుకోసం చర్యలు తీసుకోవాలని అమెరికాను కోరారు.

## అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

- **ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్**
- **భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర**
- **ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక**

న్యూఢిల్లీ,మే10( అక్షరంన్యూస్)



పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయి లో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఒవైసీ పాల్గొన్నారు.భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘానిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదన్నారు. భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహాల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు.

# గోబెల్స్ ప్రచారాన్ని నమ్ముకున్న పాక్

న్యూఢిల్లీ,మే10(( అక్షరంన్యూస్)

భాత్‌తో పోరాడే శక్తి లేకపోవడంతో ఇప్పుడు పాకిస్థాన్ అబద్దాల ప్రచారంలో దూసుకుపోతోంది. యుద్ధంలో తామేదో విజయం సాధించి, భారత్‌పై పైచేయి సాధించామని ప్రపంచానికి తెలియచేసి మార్కులు కొట్టేయాలన్న తపనలో అబద్దాలను నమ్ముకుంది. అయితే పాక్ కుయుక్తులు తెలిసిన ప్రపంచదేశాలు వీటిని నమ్మకున్నా...ఫేక్ వార్తలను ప్రచారం చేస్తోంది. జర్మనీ నియంత వెంట ఉన్న గోబెల్స్‌ను మించి ప్రచారం చేస్తోంది. గోబెల్స్ ఉంటే ఆయన ఆశ్చర్య పోయేలా ప్రచారాలను పేలుస్తోంది. జన్మన్ నియంత హిట్లర్‌ను ముంచినట్లే ఇప్పుడు పాక్‌ను కూడా ఈ ప్రచారాలు ముంచడం ఖాయం. ఇకపోతే పాక్‌కు మద్దతుగా ఏ ఒక్కదేశం ముందుకు రావడం లేదు. అలాగే టర్కీ వచ్చినా దాని పాత్ర నామమాత్రమే. రెండురోజుల యుద్ధానికే పాక్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. అనవసరంగా తోక కాల్చుకున్నట్లుగా ఇప్పుడు పాక్ పరిస్థితి ఏర్పడింది. భారత్ ప్రతిదాడులతో పాక్ కకావికలం అవుతోంది. అసలు యుద్ధం ముందున్నది. దీంతో పాక్ దిమ్మతిరిగేలా భారత్ సమాధానం ఇవ్వనుంది. ఇవన్నీ పాక్ పాలకులకు, అక్కడి సైన్యానికి తెలుసు. అయితే ప్రజలను నమ్మించాలి. నమ్మించలేక పోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారు. క్రికెట్ ఓడిపోతేనే అక్కడి ప్రజలు రాళ్లతో కొడతారు. అలాంటి యుద్ధమంటే ఆషామాషీ కాదు. అ÷-దుకే భారత్ బలగాలను దెబ్బ తీసామని, విమానాశ్రయాలు కూల్చామని, భారత్ యుద్ధవిమానాలను కూల్చేశామని అబద్దాలు ప్రచారం చేస్తోంది. దీనిని భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తోంది. అసలు వాస్వాలను ప్రపంచానికి తెలియచేస్తోంది. భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పాకిస్థాన్ తప్పుడు ప్రచారంతో సోషల్‌మీడియాలో ఇలా వక్రబుద్ధిని చాటుకుంటున్నది. దాయాది చేస్తున్న అసత్య ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం తిప్పికొడు తున్నది. సామాజికమాధ్యమాల్లో ప్రసారమవుతున్న వార్తల్లో నిజానిజాలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. శుక్రవారం మీడియాలో పలు అంశాలు ప్రచారం కాగా, వాటిపై పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి, దేశప్రజలకు వాస్తవాలకు నివేదించింది. పాకిస్థాన్‌తోపాటు పలు మీడియా సంస్థలు కూడా పాత ఫొటోలు, వీడియోలను ప్రస్తుత యుద్ధానికి సంబంధించినవిగా చిత్రీకరిస్తూ అసత్యప్రచారానికి పూనుకుంటున్నది. దీనిపై భారత్ ముందస్తుగా స్పందిస్తూ వాస్తవాలు, పారదర్శకతతో తప్పుడు సమాచారానికి చెక్ పెడుతూనే ఉన్నది. నిజానికి భారత్ ప్రతిదాడితో పాక్‌లో అనేక స్థావరాలు దెబ్బ తిన్నాయి. నాలుగు ఫైట్ జెట్లను భారత దళాలు కూల్చేశాయి. లాహోర్ విమాన వ్యవస్థను కుప్పకూల్చింది. ఇవన్నీ బయటకు రాకుండా పాక్ నానా తంటాలు పడుతోంది. ఇందుకోసం అబద్దాలను, అర్థసత్యాలను ప్రచారం చేస్తోంది. వీటిని భారత రక్షణ శాఖ ఫోటోలతో సహా ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రపంచాన్ని అప్రమత్తం చేస్తోంది. అలాగే భారతదేశ ప్రజలు ఆందోళనకు, భావోద్వేగాలకు గురికాకుండా చూస్తున్నది. సందేహాలకు తావులేకుండా చేస్తున్నది. అంతేకాదు ప్రజలకు సైతం నకిలీ వార్తలను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించే ప్రచారాలకు శ్రీకారం చుట్టింది. పాకిస్థాన్ వైమానికదళం శ్రీనగర్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుందని, పలు జెట్ విమానాలను కూల్చడంతోపాటు-, భారత సైనికులను పట్టుకుందని, ఈ దాడిలో భారత్ తీవ్రంగా నష్టపోయిందని పాకిస్థాన్ మీడియా చానళ్లు ప్రచారం చేశాయి. పాక్ మంత్రులు సహా ఉన్నతాధికారులు ఆ కంటెంట్‌ను ప్రచారం చేశారు. భారత్ దీనిపై వెంటనే స్పందించింది. రియల్ టైమ్ ఫ్యాక్ట్‌చెకింగ్ ద్వారా ఆ వీడియో మూలాలను గుర్తించింది. పాక్ అసత్య ప్రచారానికి చెక్ పెట్టింది. వాస్తవానికి ఆ దృశ్యాలు 2024 ప్రారంభంలో పాకిస్థాన్‌లోని ఖైబర్‌లో జరిగిన మత ఘర్షణలకు సంబంధించినవిగా తేటతెల్లం చేసింది. తమదేశంలోనే జరిగిన దాడిని భారత్‌లో జరిగిన దాడిగా నమ్మించే ప్రయత్నం పాక్ చేసింది. భారత బ్రిగేడ్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినట్టు పాకిస్థాన్ మరో పుకారును సృష్టించింది. దానిని కూడా భారత్ తేటతెల్లం చేసింది. సెప్టెంబర్ 2024లో రాజస్థాన్‌లోని బార్మర్‌లో ఎంఐజీ 29 జెట్ క్రాష్ అయింది. ఆ పాత చిత్రాన్నే వక్రీకరించి పాకిస్థాన్ అనుకూల సోషల్ మీడియా అసత్య ప్రచారానికి తెరతీసింది. దానిని కూడా భారత్ ఆధారాలతో బయటపెట్టింది. కశ్మీర్‌లో కనీసం 3 భారతీయ జెట్‌లు కూలిపోయాయని చైనా డైలీ ప్రచారానికి పూనుకుంది. అయితే భారత్ దానిలో నిజానిజాలను బయట పెట్టింది. చైనా డైలీ ప్రచారం చేసిన చిత్రం 2019 నాటి ఒక సంఘటనకు సంబంధించిందని ఆధారాలతో బయటపెట్టింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేరిట ఫేస్‌బుక్‌లో దుండగులు ఒక ఫేక్ అకౌంట్‌ను సైతం సృష్టించారు. పాకిస్థాన్ రహస్యంగా సైబర్ అటాక్స్ చేస్తున్నదని, పౌరులు మెసేజ్‌లను క్లిక్ చేయవద్దని తెలుపుతూ ఆ అకౌంట్‌లో ఒక పోస్టును పెట్టారు. భారత్ వెంటనే దీనిపై స్పందించింది. అజిత్ దోవల్‌కు ఫేస్‌బుక్ అకౌంటే లేదని తేల్చిచెప్పింది. నకిలీ ప్రొఫైల్ అని వెల్లడించింది. ముజఫరాబాద్‌లో సుఖోయ్ 30ఎంకేఐ విమానం కూలిపోయిందని, అందులో ఒక భారతీయ పైలట్ సజీవంగా ఉన్నాడని పాకిస్థాన్ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారానికి పూనుకున్నాయి. అయితే అది అవాస్తమని భారత్ తేల్చింది. భారత వైమానిక దళానికి చెందిన ఈ సుఖోయ్ 2014 అక్టోబర్14 మహారాష్ట్రలోని పూణే- అహ్మద్‌నగర్ హైవే సమీపంలోని కుల్వాడి గ్రామంలోని ఉండ్రేవస్తి వద్ద కూలిపోయింది. దానిని తాజా యుద్ధానికి సంబంధించిందంటూ పాక్ వక్రీకరించింది. దానిని పాక్ ఆర్మీ కూల్చినట్లుగా ప్రాచారం చేసుకుంది. ఆ పోస్టును షేర్ చేయవద్దని భారత్ స్పష్టంచేసింది. జమ్ము వైమానికదళ స్థావరంలో భారీగా వరుస పేలుళ్లు జరిగాయని కూడా పాక్ ప్రచారానికి తెరతీసింది. దాన్ని కూడా భారత్ తిప్పికొట్టింది. పాక్ ప్రచారం చేస్తున్న ఫొటో ఆగస్టు 2021లో కాబూల్ విమానాశ్రయంలో జరిగిన పేలుడుకు సంబంధించినదని బహిర్గతం చేసింది. తప్పుడు సమాచారంతో మోసపోవద్దని, కంటెంట్‌ను షేర్ చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని పౌరులకు సూచించింది. జలంధర్‌లో జరిగిన డ్రోన్ దాడికి సంబంధించిన వీడియోను ప్రజల్లో భయాందోళనలను సృష్టించడానికి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే అది ఎప్పుడో పొలాల్లో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించిన వీడియో అని తేల్చింది. అదేవిధంగా పాకిస్థాన్ సైన్యం ఒక భారతీయ సైనికపోస్ట్‌ను నాశనం చేసిందని, అందుకు సంబంధించినదిగా చెప్తూ ఓ వీడియో వైరల్ చేసింది. అది అసత్యమని పీఐబీ గుర్తించింది. భారత సైన్యంలో 20 రాజ్ బెటాలియన్ అనే యూనిట్ లేదని, ఆ వీడియో ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రచారం చేస్తున్నారని తెలిపింది. భారతదేశంపై పాకిస్థాన్ ప్రతీకారంగా క్షిపణి దాడి చేసిందనే సోషల్ మీడియాలో ఓ వీడియో చక్కర్లు కొడుతున్నది. అయితే అది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. షేర్ చేసిన వీడియో 2020 సంవత్సరంలో లెబనాన్‌లోని బీరుట్‌లో జరిగిన పేలుడుకు సంబంధించినదని తేల్చిచెప్పింది. జమ్ముకశ్మీర్‌లోని రాజౌరిలో ఆర్మీ బ్రిగేడ్‌పై ఫిదాయీన్ దాడి జరిగిందనేది కూడా అసత్యమని పీఐబీ నిర్ధారించింది. సైనిక సిబ్బంది (సీవోఏఎస్) చీఫ్ జనరల్ వీకే నారాయణ్, నార్తర్న్ కమాండ్ ఆర్మీ అధికారికి సైనిక సంసిద్ధతకు సంబంధించి ఒక రహస్య లేఖను పంపారనేదిని అబద్దమని, జనరల్ వీకే నారాయణ్ సీవోఏఎస్ కాదని, ఆ లేఖ పూర్తిగా నకిలీదని పీఐబీ స్పష్టంచేసింది. భారత సైన్యం అమృత్‌సర్‌లోని సొంత పౌరులపై దాడి చేయడానికి అంబాలా ఎయిర్‌బేస్‌ను ఉపయోగించుకుందని కూడా పాకిస్థాన్ సోషల్‌మీడియాలో అసత్యప్రచారం చేసింది. ఇది పూర్తిగా అవాస్తవమంటూ పీఐబీ తెలిపింది. భారతదేశంలోని విమానాశ్రయాల్లోకి ప్రయాణికులను నిషేధించారని కూడా ఒక పోస్ట్ వైరల్‌గా మారింది. ఆ నకిలీ కథనాన్ని పీఐబీ ఖండించింది. అసత్య ప్రచారాలు, వైరల్ అవుతున్న చిత్రాలు, వీడియోలకు సంబంధించిన వాస్తవాలను ఎప్పకప్పుడు రట్టు- చేస్తూ పాక్, దాని అనుకూల శక్తుల ప్రచారానికి అడ్డుకట్ట వేస్తున్నది. ఇలాటి ప్రచారాలతో సొంత ప్రజలను ఎంతకాలం నమ్మిస్తారన్నది చూడాలి. యుద్ధంలో తెగువ చూపే ధైర్యం లేక జనావాసాల్లో దాడులకు తెగబడుతున్న పాక్‌ను భారత సైన్యం తిప్పికొడుతోంది.



# తప్పుడు వార్తలతో పాక్ హల్‌చల్

**ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్న భారత్**

**తప్పడు ప్రచారాలకు చైనా సైదోడు**

న్యూఢిల్లీ,మే10 అక్షరంన్యూస్)

ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్‌తో పాకిస్తాన్ విలవిలలాడిపోతోంది. ఏం చేయాలో, ఎలా దెబ్బకొట్టాలో తెలీక.. చివరకు తప్పుడు ప్రచారానికి తెర తీస్తోంది. దీనికి తన మిత్ర దేశమైన చైనా సపోర్టు కూడా తీసుకుంది. సాధారణ ప్రజలపై తాము దాడులు చేయడం లేదని పాకిస్థాన్ బుకాయింపులను భారత ఆర్మీ తిప్పికొట్టింది. జమ్ములోని నివాస ప్రాంతాలు, ఆలయాలపై పాక్ నిరంతరం దాడులకు తెగబడుతోందని కేంద్రం పేర్కొంది. అందుకు సాక్ష్యంగా వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. జమ్మూకశ్మీర్‌లోని శంభూ దేవాలయం ధ్వంసమైనట్లు రక్షణ శాఖ ఫొటోలు, వీడియోను విడుదల చేసింది. రాత్రంతా డ్రోన్లతో దాడులు చేస్తూనే ఉందని.. భారత ఆర్మీ వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు- పేర్కొంది. దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడేందుకు సాయుధ బలగాలు కృతనిశ్చయంతో సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేసింది. పశ్చిమ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం కొనసాగుతున్నది. దాయాది పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతున్నది. సరిహద్దు వెంట కవ్వింపు చర్యలకు దిగుతూ.. దాడులు చేస్తున్నది. శనివారం ఉదయం కూడా డ్రోన్ అటాక్ జరిగింది. తెల్లవారుజామున 5 గంటలకు.. పాక్‌కు చెందిన డ్రోన్లు భారీ సంఖ్యలో అమృత్‌సర్‌లోని ఖాసా కంటోన్మెంట్‌లో కనిపించాయి. తక్షణమే భారతీయ సైన్యం స్పందించింది. ఎయిర్ డిఫెన్స్ యూనిట్లు ఆ డ్రోన్లను కూల్చివేసినట్లు ఇండియన్ ఆర్మీ ప్రకటించింది. దానికి సంబంధించిన వీడియోను ఆర్మీ విడుదల చేసింది. ఇకపోతే పాక్ తప్పుడు ప్రచారాలకు చైనా దోహదపడుతోంది. పాక్, చైనా రెండూ కలిసి భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400 పై తప్పుడు ప్రచారానికి తెగబడ్డాయి.. సోషల్ మీడియా వేదికగా పాకిస్తాన్ పోస్టు చేస్తున్న తప్పుడు ప్రచారాలను చైనా ప్రచారంలోకి తెస్తోంది..భారత్ దాడులతో ఉక్కిరిబిక్కిరవుతున్న పాకిస్తాన్ ఎలాగైనా కసి తీర్చుకోవాలనే అక్కసుతో ఏవేవో కుటిల ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దుల వెంబడి కాల్పులకు తెగబడడం, డ్రోన్‌లో దాడులు చేయడం వంటి ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇండియన్ ఆర్మీ వాటిని దీటుగా ఎదుర్కొంటోంది. అయితే ఈ క్రమంలో పాకిస్తాన్ విష ప్రచారానికి సిద్ధమైంది. భారత్ మిలిటరీ స్థావరాలపై దాడి చేశామంటూ ఒకసారి, పాక్ సైబర్ సైన్యం దాడిలో భారత్ పవర్‌గ్రిడ్ 70శాతం నిర్వీర్యమైపోయిందని మరోసారి.. ఇలా తప్పుడు వార్తలు పోస్టు చేస్తోంది. అయితే అ వార్తలన్నీ ఫేక్ న్యూస్ అంటూ భారత వార్తాసంస్థ స్పష్టం చేస్తూ వచ్చింది. ఈ క్రమంలో తాజాగా, భారత గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400పై దాడి చేశామంటూ మరో వార్తను ప్రచారం చేసింది. భారత శక్తిమంతమైన క్షిపణి రక్షణ వ్యవస్థను పాక్‌కు చెందిన జేఎఫ్-17 యుద్ధ విమానంతో కూల్చేశామంటూ పాక్ ప్రభుత్వ రంగ మీడియా సంస్థ పేర్కొంది. అయితే ఈ వార్తలను చైనా ప్రభుత్వ రంగానికి చెందిన మీడియా ప్రచారంలోకి తెచ్చింది. అలాగే అజర్ బైజన్‌కు చెందిన మరో సంస్థ కూడా ఈ వార్తను వైరల్ చేసింది. ఈ వార్తలపై భారత ఆర్మీ అధికారులు స్పందించారు. పాక్ చేస్తున్న ప్రచారం తప్పు అని భారత సైనికాధికారులు తెలియజేశారు.ఎస్-400.. అనేది అత్యాధునిక రక్షణ వ్యవస్థ అని చెప్పొచ్చు. దీని రాడార్ రేంజి సుమారు 600 కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఇందులో మొత్తం మూడు భాగాలు ఉంటాయి. క్షిపణి లాంచర్లు, శక్తివంతమైన రాడార్, కమాండ్ సెంటర్. ఇది విమానాలు, క్రూయిజ్ క్షిపణులతో పాటూ వేగంగా కదిలే ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణులను కూడా ఢీకొట్టగలదు. ఈ రక్షణ వ్యవస్థను ప్రపంచంలో ఇప్పటివరకు రష్యా, చైనా, టర్కీలు వినియోగిస్తున్నాయి.

# బాలీవుడ్‌లో ఆపరేషన్ సిందూర్..!



'ఆపరేషన్ సిందూర్' శత్రుదేశం వెన్నులో వణుకుపుట్టిస్తోన్న పేరిది. ప్రతి భారతీయుడు సగర్వంగా చెప్పుకొంటున్న ఈ పేరుతో సినిమా రానుంది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా మన సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పేరుతో బాలీవుడ్‌లో సినిమాను తెరకెక్కించనున్నారు. దీనిపై అధికారిక ప్రకటన చేసి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఉత్తమ్ నితిన్ దర్శకత్వంలో ఈ సినిమా రానుంది. నిక్కీ విక్కీ భగ్నానీ ఫిల్మ్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కనుంది. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో యూనిఫాం ధరించి.. రైఫిల్ పట్టుకొని నుదుటన సిందూరం పెట్టుకుంటోన్న మహిళను చూపారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్‌లో ఫైటర్ జెట్‌లను, మండుతున్న యుద్ధ భూమిని చూపారు. ప్రస్తుతం భారత్ - పాక్‌ల మధ్య జరుగుతోన్న ఉద్రిక్తతలను, పహల్గాం సంఘటనను ఈ చిత్రంలో చూపనున్నట్లు- స్పష్టమవుతోంది. త్వరలోనే ఇందులో నటించనున్న నటీ-నటు-ల వివరాలను వెల్లడించనున్నారు. ఉగ్రవాద లోకానికి వణుకు పుట్టించిన 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సినిమా తీసేందుకు సినీ దర్శక నిర్మాతలు పోటీ-పడ్డారు. ఈ పేరును ప్రకటించినప్పుడే సుమారు 15 నిర్మాణ సంస్థలు దీనికోసం రిజిస్టర్ చేసుకున్నాయి. ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్‌లో జీ స్టూడియోస్, టీ--సిరీస్ లాంటి కొన్ని బాలీవుడ్ బడా నిర్మాణసంస్థలు కూడా ఈ పేరు కోసం పోటీ-పడుతూ దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.



## చిక్కుల్లో అంబటి రాయుడు

భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం ఐపీఎల్ మ్యాచ్‌ను నిలిపివేశారు. ఇప్పుడు ఏకంగా ఐపీఎల్ 2025నే వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. 'ఆపరేషన్ సింధూర్' తర్వాత రెండు దేశాల సైన్యా మధ్య వార్ నడుస్తోంది. పాకిస్తాన్ ప్రతి దుష్ట ప్రయత్నానికి భారత సైన్యం తగిన విధంగా సమాధానం ఇస్తోంది. టీమ్ ఇండియా క్రికెటర్లు కూడా నిరంతరం దేశ సైన్యానికి ధైర్యం చెబుతున్నారు. ఇదే సమయంలో మాజీ భారత క్రికెటర్ అంబాటి రాయుడు చేసిన ఒక పోస్ట్ దుమారం రేపింది. అంబాటి రాయుడు '%శ%' లో గురువారం మే 8న ఒక పోస్ట్ చేశాడు. పాకిస్తాన్ భారతదేశంపై డ్రోన్, క్షిపణుల దాడి చేసిన సమయంలో ఈ పోస్ట్ చేశాడు. భారత సైన్యాల వాయు రక్షణ వ్యవస్థ ఈ దాడులను తిప్పికొట్టాయి. పాకిస్థాన్ దుష్ట పన్నాగాలపై భారతదేశం ఘాటుగా స్పందిస్తున్న వేళ రాయుడు, "కన్నుకు కన్ను అంటే ప్రపంచమంతా అంధకారమవుతుంది." అని ట్వీట్ చేశాడు. ఆయన పోస్టుపై నెటిజన్లు ఫైర్ అయ్యారు. ఒక నెటిజన్ వెంటనే ట్వీట్‌ను తొలగించమని కోరాడు. మరొకరు, మనం అలా అనుకుంటున్నంత వరకు మన రెండు కళ్ళు పోతాయని అన్నారు. వివాదం పెరుగుతున్న విషయాన్ని గమనించిన రాయుడు మరో పోస్ట్ చేసి నష్ట నివారణకు ప్రయత్నించాడు. ఆయన రాశారు-''జమ్మూ కాశ్మీర్, పంజాబ్, భారత సరిహద్దులోని ఇతర ప్రాంతాలలో అందరి భద్రత, శాంతి కోసం ప్రార్థన చేస్తున్నాను. దీనితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికి బలాన్ని, భద్రతను , త్వరితగతిన కోలుకునే శక్తి ఇవ్వాలని ఆశిస్తున్నాను. జై హింద్." అని పోస్టు చేశాడు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 నిర్దోషులను చంపారు. దీనికి ప్రతిగానే భారతదేశం, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసింది. మొత్తం 9 ఎయిర్ స్ట్రైక్‌లు చేసింది. ఈ ఎయిర్ స్ట్రైక్‌లో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలను నాశనం అయ్యాయి. అప్పటి నుంచి పాకిస్తాన్ ఆగ్రహంతో ఊగిపోతోంది. ఏదోలా భారత్‌ను దెబ్బతీయాలని విఫలయత్నం చేస్తోంది. పాకిస్థాన్ చేస్తున్న అన్ని దుస్సాహసాలను భారత్ విజయవంతంగా తిప్పికొడుతోంది.

# త్వరలోనే ఐపీఎల్ రీ స్టార్ట్ అవుతుంది




భారత్?లో నెలకొన్న టెన్షన్ వాతావరణం కారణంగా 2025 ఐపీఎల్? టోర్నమెంట్?ను బీసీసీఐ వారం రోజులు వాయిదా వేసింది. ఈ సీజన్?లో ఇంకో 16 మ్యాచ్?లు (లీగ్ ం ప్లే ఆఫ్స్, ఫైనల్) మిగిలి ఉన్నాయి. అయితే ఈ టోర్నీ మళ్లీ ఎప్పుడు పునః ప్రారంభం అవుతుందోనని ఇప్పటికైతే క్లారిటీ లేదు. అయితే దీనిపై మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ స్పందించాడు. త్వరలోనే ఐపీఎల్? రీ స్టార్ట్ అవుతుందని చెప్పాడు. భారత్ దాడిని మరికొంత కాలం తట్టుకునే శక్తి పాకిస్థాన్?కు లేదని గంగూలీ అన్నాడు. బీసీసీఐ తప్పకుండా ఈ ఐపీఎల్ టోర్నీని పూర్తి చేస్తుందని పేర్కొన్నాడు. 'భారత్?లో ప్రస్తుతం యుద్ధ వాతావరణం నెలకొంది. అందువల్లే బీసీసీఐ ఐపీఎల్‌ను వాయిదా వేసింది. భారత క్రికెటర్లే కాకుండా టోర్నీలో ఫారిన్ ప్లేయర్లు చాలా మంది ఆడుతున్నారు. వారి భద్రత విషయంలో అస్సలు రాజీ పడకూడదు' అని గంగూలీ వ్యాఖ్యానించాడు'ఐపీఎల్ 2025 సీజన్ త్వరలోనే రీ స్టార్ట్ అవుతుంది. టోర్నీ ప్రస్తుతం కీలక దశలో ఉంది. ధర్మశాల, దిల్లీ, చండీగఢ్, జైపూర్ స్టేడియాల్లో ఇంకొన్ని మ్యాచులు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో బీసీసీఐ తీసుకున్న నిర్ణయం సరైనదే. పంజాబ్- దిల్లీ మ్యాచ్? సమయంలో ఏం జరిగిందో చూశాం. అయితే ప్రస్తుత ఒత్తిడిని ఇంకొంత కాలం తట్టుకునే సీన్ పాక్?కు లేదు. త్వరలోనే పరిస్థితులు అదుపులోకి వస్తాయి. బీసీసీఐ తప్పకుండా ఐపీఎల్‌ను పూర్తి చేస్తుంది' అని గంగూలీ తెలిపాడు. అయితే, తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ సీజన్ మే 25దాకా జరగాల్సి ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ వాయిదా పడింది. ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్?ల ప్రకారం, ప్రస్తుతం పాయింట్స్ టేబుల్?లో గుజరాత్ జెయింట్స్ (16), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (16), పంజాబ్ కింగ్స్ (15), ముంబయి ఇండియన్స్ (14) జట్లు వరుసగా తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి.

# విరాట్ టెస్టులకు గుడ్ బై?

టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కొద్ది రోజుల కిందటే బీసీసీఐ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. జూన్?లో ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ పర్యటన కంటే ముందే విరాట్ టెస్టులకు వీడ్కోలు పలకాలని భావిస్తున్నాడట. తన రిటైర్మెంట్ ఆలోచనను పరిగణనలోకి తీసుకోవాలని బీసీసీఐకు విరాట్?కు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. బీసీసీఐ కూడా దీనిపై స్పందించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే రిటైర్మెంట్ విషయంలో మరోసారి ఆలోచించుకోవాలని విరాట్?కు సూచించిందట. ఇక త్వరలోనే ఇంగ్లాండ్ పర్యటనకు భారత్ జట్టును సెలక్షన్ కమిటీ ప్రకటించనుంది. ఈ సిరీస్?తోనే టీమ్ఇండియా 2025- 27 వరల్డ్? టెస్టు ఛాంపియన్?షిప్ ప్రారంభం కానుంది. ఒకవేళ విరాట్ రిటైర్మెంట్ ప్రకటిస్తే, ఈసారి ఇంగ్లాండ్?కు వెళ్లే జట్టులో అనుభవం లేని యంగ్ ప్లేయర్లే ఉండే ఛాన్స్ ఉంది. కాగా, 36ఏళ్ల విరాట్ ఇప్పటివరకు 123 టెస్టుల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. 46.85 సగటుతో 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 శతకాలు, 31 అర్ధ శతకాలు ఉన్నాయి. ఏడుసార్లు 200ం స్కోర్ సాధించాడు. ఇక 2014లో కెప్టెన్?గా ప్రమోట్ అయ్యాడు. 68 టెస్టుల్లో టీమ్ఇండియాకు నాయకత్వం వహించాడు. ఇందులో భారత్ 40మ్యాచ్?ల్లో విజయం సాధించింది. 17 టెస్టుల్లో ఓడగా, 11 డ్రా గా ముగిశాయి. విన్నింగ్ పర్సెంటేజీ 58.82గా ఉంది. గతేడాది టీ20 వరల్డ్?కప్? ఫైనల్? మ్యాచ్ అనంతరం పొట్టి ఫార్మాట్?కు విరాట్ రిటైర్మెంట్ ఇచ్చేశాడు. అప్పట్నుంచి టెస్టు, వన్డేల్లో కొనసాగుతున్నాడు.




అదే సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా కూడా టీ20 నుంచి తప్పుకున్నారు. ఇక రోహిత్ శర్మ రీసెంట్?గానే టెస్టు ఫార్మాట్?కు కూడా గుడ్? బై చెప్పాడు. జూన్‌లో ఇంగ్లండ్ టూర్‌కు టీమిండియా వెళ్లనుంది. దీని కోసం జట్టును ఎంపిక చేసేందుకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ సన్నాహాలు చేస్తోంది. ఇంతలో రోహిత్ మొదట తప్పుకున్నాడు. ఇప్పుడు కోహ్లీ కూడా అదే బాటలో వెళు తున్నాడు. టెస్టు ఛాంపియన్ షిప్ రేస్ మొదలుకానుంది. ఇలాంటి టైంలో ఇంగ్లండ్ టూర్‌కు కీలకమైన ఇద్దరు సీనియర్లు లేకపోవడం పెద్ద లోటు కానుంది. అందుకే రోహిత్‌ను ఎలాగో అపలేకపోయిన బీసీసీఐ, కోహ్లీనైనా ఆపాలని చూస్తున్నట్టు కనిపిస్తోంది. టెస్టుల్లో అడుగు పెట్టినప్పటి నుంచి కోహ్లీకి అద్భుతమైన రికార్డు ఉంది. కేవలం గతేడాది నుంచి మాత్రమే కోహ్లీ ఫామ్‌లో ఉండటం లేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో చాలా ఇబ్బంది పడ్డాడు. ఐదు టేస్టులు ఆడిన కోహ్లీ కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు. పెర్త్‌లో సెంచరీ చేసి ఫామ్‌లోకి వచ్చినట్టే అనిపించుకున్నా తర్వాత మ్యాచ్‌లలో ప్రభావం చూపలేకపోయాడు. నాలుగు మ్యాచ్‌లలో కేవలలం 85 పరుగులు మాత్రమే చేశాడు. ఈ టెస్టు సిరీస్‌లో పది సార్లు అవుటైన కోహ్లీ 8సార్లు కూడా స్లిప్‌లోనే క్యాచ్ ఇచ్చిన తన బలహీతను బహిర్గతం చేసుకున్నాడు. ఇప్పటి వరకు కోహ్లీ 123 టెస్టులు ఆడాడు. అందులో 30 సెంచరీలు ఉన్నాయి. మొత్తంగా 9,230 పరుగులు చేశాడు.



# డ్రగ్ రాకెట్ లో చిక్కుకున్న మెక్ గిల్

ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ స్టువర్ట్ మెక్ గిల్ డ్రగ్ కేసులో ఇరుక్కున్నాడు. డ్రగ్ స్మగ్లింగ్ ఆరోపణలతో అతనికి తాజాగా కోర్టు శిక్ష విధించింది. అయితే అతనికి జైలుకు బదులుగా 22 నెలల ఇంటెన్సివ్ కరెక్షన్స్ తో పాటు 495 గంటల సామాజిక సేవ చేయాలని ఆదేశించింది. గత రెండునెలల కిందటే ఈ 54 ఏళ్ల స్పిన్నర్ నేరం చేశాడని తేలింది. అయితే అప్పుడు తీర్పును వాయిదా వేసిన కోర్టు.. తాజాగా శిక్షను ఖరారు చేసింది. మెక్ గిల్ పై డ్రగ్ సప్లై ఆరోపణలు ఉన్నాయి. గత కొంతకాలంగా అతనిపై ఈ కేసు నడుస్తోంది. తాజాగా తీర్పు రావడంతో మెక్ గిల్ కు శిక్ష ఖరారైంది. నిజానికి 2021 ఏప్రిల్లోనే కేజీ కొకెయిన్ ను సరఫరా చేయడానికి మెక్ గిల్ ఒప్పందం చేసుకున్నాడు. అయితే అప్పుడు జరిపిన దాడుల్లో తను ఒక పార్టీకి ఈ డ్రగ్ ను సరఫరా చేయడానికి ఒప్పుకున్నానని తెలిపాడు. అలాగే తనకు ఎవరైతే డ్రగ్ సరఫరా చేస్తాడో తన బావమరిది మారినో సోటిరోపోలస్ కు పరిచయం చేశాడు. ఈ తతంగానికి సిడ్నీ ఉత్తర తీరంలోని తన రెస్టారెంట్ ను వేదికగా చేసుకున్నాడు. దాడుల్లో పట్టుబడిన మెక్ గిల్.. అన్యాయంగా తనను ఈ కేసులో ఇరికిస్తున్నారని వాఖ్యానించాడు. ఆ తర్వాత విచారణ అనంతరం తను చేసిన నేరాన్ని అంగీకరించాడు. తన రెస్టారెంట్లో జరిగిన ఈ డీల్.. మెక్ గిల్ కు తెలియకుండా జరగదని, అధికారులు తగిన సాక్ష్యాలు చూపించడంతో మెక్ గిల్ దారికి వచ్చాడు. మరోవైపు గతేడాది మెక్ గిల్ కిడ్నాపు కు గురైనట్లు కూడా కథనాలు వచ్చాయి. అయితే డ్రగ్ డీల్ లోనే ఇద్దరు అన్నదమ్ములు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. ఒకప్పటి తన సహచరుడు మెక్ గిల్.. ఇలా డ్రగ్ కేసులో చిక్కుకోవడంతో అతనికి బాసటగా మాజీ కెప్టెన్ స్టీవ్ వా నిలిచాడు. అతనికి బాసటగా ఒక లెటర్ ను కూడా రాశాడు. భవిష్యత్తులో తను ఎలాంటి నేరానికి పాల్పడటంటూ, కష్టపడి పని చేస్తాడని వివరించాడంతో కోర్ట్ కన్విన్స్ అయి శిక్ష తీవ్రతను తగ్గించింది. శుక్రవారం స్తానిక డౌనింగ్ సెంటర్ డిస్ట్రిక్ట్ కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. ప్రధానంగా లెగ్ స్పిన్నర్ అయిన మెక్ గిల్.. దిగ్గజ స్పిన్నర్ షేన్ వార్న్ నీడన ఉండిపోయాడు. వీరిద్దరూ ఒకే సమయంలో కెరీర్ మొదలు పెట్టడంతో వార్న్.. లేని సమయాల్లో మాత్రమే గిల్ కు అవకాశం దక్కింది. ఈ క్రమంలో 44 టెస్టులు, 3 వన్డేలు ఆడిన మెక్ గిల్ ఓవరాల్ గా 214 వికెట్లు తీశాడు. అతని అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన 8/108 కావడం విశేషం. 1998 నుంచి 2008 వరకు దాదాపు 11 సంవత్సరాలు ఆసీస్ తరపున మెక్ గిల్ ప్రాతినిధ్యం వహించాడు.

# దశాబ్దాల బాధకు ఇది సమాధానం

**యుద్ధంపై జాన్వీకపూర్ పోస్ట్**



పాకిస్థాన్-భారత్ యుద్ధ నేపథ్యంలో ఇండియన్ ఆర్మీపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. సామాన్యుడి నుంచి సెలబ్రిటీల దాకా అందరూ ఇండియన్ ఆర్మీకి మద్దతు పలుకుతున్నారు. జాన్వీకపూర్ ఇప్పటికే వరుసగా పోస్టులు పెడుతూ ఇండియన్ ఆర్మీకి మద్దతు ప్రకటిస్తోంది. తాజాగా యుద్ధ వాతావరణం గురించి సుదీర్ఘ పోస్టు పెట్టింది. 'ఇన్ని రోజులు మనం యుద్ధం రావొద్దనే కోరుకున్నాం. కానీ టెర్రరిస్టుల మన ప్రజలను చంపుతుంటే సహించేది లేదు. ఇండియా ఎన్నడూ కయ్యానికి కాలు దువ్వలేదు. ఇన్ని రోజులు మన మీద జరిగిన దాడులను తిప్పి కొడుతున్నాం. కానీ దశాబ్దాల బాధ ఇప్పుడు పెరిగింది. ఆ బాధను తీర్చుకోవడానికే ఇప్పుడు మన ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది. ఇది దూకుడు కాదు.. దశాబ్దాల బాధకు సమాధానం. -టె-ర్రరిస్టులు అనే వారు భూమ్మీద ఉండటానికి వీల్లేదు. మన సైనికులు బార్డర్ దగ్గర పోరాడుతూ మనల్ని కాపాడుతున్నారు. మన దేశ సౌభ్రాతృత్వాన్ని కాపాడుతున్న సైనికులకు ఎప్పటికీ రుణపడి ఉండాలి. వాళ్ల వల్లే మనం సేఫ్ గా ఉంటు-న్నాం. ఇలాంటి -టైమ్ లో దేశమంత మన ఇండియన్ ఆర్మీకి మద్దతు నిలవాలి. ఎలాంటి ఫేక్ న్యూస్ ను వ్యాప్తి చేయొద్దు' అంటూ చెప్పుకొచ్చింది ఈ బ్యూటీ.

# నాకు తెలియకుండానే హీరోను చేశారు

**శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్ మూవీపై వెన్నెల కిషోర్**



తాను హీరో అని తనకే తెలియకుండా ఒక సినిమా చేసినట్లు- వెన్నెల కిషోర్ చెప్పుకొచ్చాడు. అసలు విషయం ఏమిటంటే, వెన్నెల కిషోర్ కీలకపాత్రలో 'శ్రీకాకుళం షర్లాక్ హోమ్స్' అనే సినిమా రూపొందింది. ఈ సినిమాలో హీరో వెన్నెల కిషోర్ అని ముందు నుంచి సినిమా టీం చెబుతూ వచ్చింది. అంతేకాక, వెన్నెల కిషోర్ ప్రమోషన్స్‌కి ఎందుకు రాలేదు అంటే, అది ఆయన్ని అడగాలంటూ కామెంట్ చేయడం హాట్ టాపిక్ అయింది. ఈ విషయం మీద వెన్నెల కిషోర్ స్పందించాడు. నాకు నేను ఈ సినిమాలో హీరో అనే సంగతి తెలియదు. నాకు ముందుగా సినిమా కథ మొత్తం చెప్పలేదు. ఈ మధ్య నేను అలా అడగడం కూడా మానేశాను. ఎందుకంటే కొంతమంది కథ మొత్తం అడిగితే ఫీల్ అవుతున్నారు. కాబట్టి నా వరకు ట్రాక్ చెప్పమన్నాను, చెప్పారు. ఏడు రోజుల డేట్స్ ఇచ్చాను, షూట్ చేశాను. తర్వాత ఇంకొన్ని ఎమోషనల్ సీన్స్ యాడ్ చేయాలన్నారు. వెళ్లి నటించి వచ్చాను. సినిమా రిలీజ్ సమయంలో నేను హీరో అని పోస్టర్ వేస్తే ఆశ్చర్యపోయాను. అసలు నాకే తెలియకుండా నన్ను హీరోగా ఎలా చేశారో అర్థం కాలేదు. నాకు ముందు చెప్పినప్పుడు ఆ సినిమాలో వేరే హీరో ఉన్నాడు, అతనికి జంటగా అనన్య నాగాళ్ల నటిస్తుందని చెప్పారు. కానీ చివరికి నన్ను హీరోగా చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇది నాకు తెలియకుండా జరిగింది.


# మరోమారు విజయ్,రష్మికల జోడీ




విజయ్ దేవరకొండ ఈ నెలలోనే 'కింగ్డమ్' సినిమాతో సందడి చేయనున్నారు. ఆ తర్వాత ఆయన చేయనున్న సినిమాలు

ఇప్పటికే ఖరారైన సంగతి తెలిసిందే. రెండు సినిమాలూ సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాయి. విజయ్ దేవరకొండ పుట్టినరోజుని పురస్కరించుకుని శుక్రవారం ఆయా సినిమాలకి సంబంధించిన పోస్టర్లని విడుదల చేశాయి చిత్రబృందాలు. విజయ్ దేవరకొండ (÷ుశా ఉ।÷ఎ।సశుశ) కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్, ఓటి.సిరీస్ సంస్థలు కలిసి ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్ నిర్మాతలు. ఇందులో విజయ్ సరసన రష్మిక కథానాయిక. బ్రిటిష్‌పాలన కాలం నేపథ్యంలో, 1854 - 1878 మధ్య జరిగిన చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది. విజయ్ ధ్యానముద్రలో ఉన్న లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. పాన్ ఇండియా స్థాయిలో, ఇప్పటివరకూ ఎవరూ స్పృశించని కథాంశంతో వస్తున్న ఓ శక్తిమంతమైన సినిమా ఇదని చిత్రవర్గాలు తెలిపాయి. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, రవికిరణ్ కోలా దర్శకత్వంలోనూ ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు - శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా, పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా రూపొందుతోంది. త్వరలోనే రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభిస్తున్నట్టు-గా ప్రకటిస్తూ, లుక్‌ని విడుదల చేసింది చిత్రబృందం. భారతీయ సైన్యానికి తన వంతు బాధ్యతగా విరాళాన్ని అందజేయనున్నట్టు- తెలిపారు కథానాయకుడు విజయ్ దేవరకొండ. రానున్న కొన్ని వారాలపాటు- తన క్లాత్ బ్రాండింగ్ రౌడీ వేర్ అమ్మకాలతో వచ్చే లాభాల్లో కొంత వాటాని భారత సైన్యానికి విరాళంగా ఇవ్వనున్నట్టు- ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మేడ్ ఇన్ ఇండియా మాత్రమే కాదు, మేడ్ ఫర్ ఇండియా కూడా అంటూ తన సామాజిక మాధ్యమాల ద్వారా ఓ పోస్ట్‌ని పంచుకున్నారు విజయ్.

# ప్రదీప్ రంగనాథన్..డ్యూడ్ మూవీ



తమిళ సినీ ఇండస్ట్రీలో 'లవ్ టుడే' సినిమాతో నటుడిగా, డైరెక్టర్‌గా సంచలన ఎంట్రీ ఇచ్చిన ప్రదీప్ రంగనాథన్, 'డ్రాగన్' సినిమాతో తన సక్సెస్ జర్నీని కంటిన్యూ చేశాడు. ఈ ద్విభాషా మూవీ తమిళ, తెలుగు ఆడియన్స్‌ను ఫిదా చేస్తూ అతని ఫేమ్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. బ్యాక్ టు- బ్యాక్ హిట్స్‌తో జోష్‌లో ఉన్న ప్రదీప్, ఇప్పుడు బిగ్ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీలో హీరోగా చేస్తున్నాడు. ఈ సినిమాతో కీర్తిస్వరన్ డైరెక్టర్‌గా డెబ్యూ చేయబోతున్నాడు. 'ప్రేమలు' స్టార్ మమితా బైజు ఈ సినిమాలో హీరోయిన్‌గా కనిపించనుండగా, సీనియర్ యాక్టర్ శరత్ కుమార్ ఓ కీలక రోల్‌లో నటిస్తున్నాడు. మేకర్స్ సినిమా -టైటిల్‌ను ఆఫీషియల్‌గా రివీల్ చేసి, పోస్టర్‌ను లాంచ్ చేశారు. అలాగే, రిలీజ్ డేట్ గురించి కూడా బిగ్ అనౌన్స్‌మెంట్ చేశారు. 'డ్యూడ్' అనే కూల్, యూత్‌ఫుల్ -టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ప్రదీప్ రంగనాథన్ సీరియస్ అండ్ ఇం-టె-న్స్ లుక్‌లో దర్శనమి చ్చాడు. అతని ఫేస్‌పై గాయాలు, హ్యాండ్‌లో మంగళసూత్రం, గట్స్‌తో నిండిన ఎక్స్‌ప్రెషన్‌తో ఈ పోస్టర్ కళ్లు చెదిరేలా ఉంది. -టైటిల్, ఫస్ట్ లుక్ చూస్తే, 'డ్యూడ్' ఒక మోడర్న్ ట్విస్ట్‌తో ఫుల్ ఎంటర్-టైన్‌మెంట్ ప్యాకేజ్‌గా కనిపిస్తోంది. ఈ సినిమా 2025 దీపావళి సీజన్‌లో వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ ద్విభాషా ప్రాజెక్ట్ కోసం యంగ్ అండ్ టాలెం-టె-డ్ టీ-మ్‌ను రంగంలోకి దింపింది. మ్యూజిక్ డిపార్ట్‌మెంట్‌లో రైజింగ్ స్టార్ సాయి అభ్యంకర్ లీడ్ చేస్తుండగా, సినిమాటోగ్రఫీని నికేత్ బొమ్మి హ్యాండిల్ చేస్తున్నాడు. ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు, ఎడిటింగ్‌ను బరత్ విక్రమన్ స్టీర్ చేస్తున్నారు, సినిమా విజువల్ వరల్డ్‌ను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లడానికిప్రస్తుతం షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతోంది. దీపావళికి ఆడియన్స్‌కు కిక్కిచ్చే ఎంటర్-టైనర్ ఇవ్వడానికి టీ-మ్ ఫుల్ స్పీడ్‌లో వర్క్ చేస్తోంది. 'డ్యూడ్' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ లాంగ్వేజెస్‌లో రిలీజ్ కానుంది.

# ప్రేయసితో పబ్లిక్‌గా చక్కర్లు కొడుతున్న గబ్బర్..



శిఖర్ ధావన్, అతని ప్రేయసి సోఫీ షైన్ మరోసారి అభిమానుల దృష్టిని ఆకర్షించారు. వీరిద్దరూ ఇటీవల ఎక్కడో కనిపించినట్లు, ఈ జంట తమ సంబంధం గురించి గోప్యంగా సంకేతాలు ఇచ్చినప్పటికీ, ఇప్పుడు వారు ఒకరికొకరు సహజంగా, ప్రేమలో ఉన్నట్లు కనిపించారు. ఈసారి, వారు తమ ప్రేమను దాచుకోవాలని కోరుకోకుండా, పూర్తిగా ఎంజాయ్ చేస్తూ కలిసి కనిపించారు. శిఖర్ ధావన్ తన ప్రేయసితో విమానాశ్రయం ప్రదేశంలో బయటకు నడుస్తూ కనిపించాడు. గబ్బర్ ఎర్రటి బాలెన్సియాగా టీ షర్ట్, నల్ల జాగర్లు, ఎర్రటి స్నీకర్లతో చాలా స్టైలిష్ గా కనిపించాడు. తన సిగ్నేచర్ సన్నీలను ధరించి, ధావన్ తన ప్రత్యేకమైన స్టైల్ చూపిస్తూ, ఏదైనా అతను ధరించిన దుస్తులలో ప్రశంసలు పొందేవాడిగా కనిపించాడు. అదే సమయంలో, సోఫీ షైన్ కూడా తన స్టైలిష్ లుక్‌లో కనిపించింది. పౌడర్-బ్లూ షర్ట్, రిలాక్స్-ఫిట్ జీన్స్, డార్క్ షేడ్స్‌తో ఆమె సున్నితమైన శైలిలో కూల్‌గా కనిపించింది. %జ%గత ఏడాది, శిఖర్ ధావన్ తన భార్య ఆయేషా ముఖర్జీతో విడిపోయిన తర్వాత, చాలా నిశ్శబ్దంగా ఉండే ప్రయత్నం చేశారు. అయితే, సోఫీ షైన్ ఈ జంట ప్రేమకథను బయటపెట్టాలని నిర్ణయించుకుంది. గత వారం, సోఫీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో "నా" అంటూ ఒక మధురమైన పోస్ట్ పంచుకుంది. ఈ పోస్ట్ అభిమానులందరినీ ఆశ్చర్యపరిచింది, ఎందుకంటే ఈ విధంగా ఆమె ఈ ప్రేమను అధికారికంగా ప్రకటించింది. ఇంతవరకు, శిఖర్-సోఫీ ఈ ప్రేమకథను జూన్ 2023లో ప్రారంభించారు. మొదట, ధావన్ సోఫీ షైన్ పోస్ట్‌లలో ఒకదాన్ని లైక్ చేయడంతో ఈ కథ మొదలైంది. మొదటి చూపులో అది ఒక సాధారణ స్నేహం వంటిదిగా కనిపించగా, తరువాత అది ఒక ప్రేమకథగా మారింది. ఈ జంట దుబాయ్‌లో కలిసినట్లు చెబుతున్నారు, అక్కడ వారు స్నేహితులుగా మొదలయ్యారు, అయితే తరువాత వారి మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడింది. ఈ జంట ప్రస్తుతం ఒక సంవత్సరం పాటు కలిసి ఉంటున్నట్లు సమాచారం. అందువల్ల, వారు తరచూ కలిసి కనిపించడం, తమ ప్రేమను వ్యక్తం చేయడం కొనసాగిస్తుంటారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609